Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 189 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 5 - 3 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## మోదీ పర్యటన తర్వాత ఇరాన్‌పై దాడులు.. ఇజ్రాయెల్ రాయబారి ఏమన్నారంటే..



**ఇంటన్‌నెట్ డెస్క్:** ఇరాన్ – ఇజ్రాయెల్ దేశాల మధ్య గత ఐదు రోజుల నుంచి యుద్ధం నడుస్తోంది. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్, అమెరికా దళాలు సంయుక్తంగా ఇరాన్‌పై బాంబు దాడులు చేశాయి. ఇరాన్ నాయకులే లక్ష్యంగా టెహ్రాన్‌లోని 30 చోట్ల బాంబు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన భార్య, కూతురు, అల్లుడు, మనవడు ప్రాణాలు కోల్పోయారు. శనివారం జరిగిన దాడుల్లో ఖమేనీ చనిపోగా.. మరుసటి రోజు ఈ విషయాన్ని ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇజ్రాయెల్, అమెరికాలపై ప్రతి దాడులకు దిగింది.

**ప్రధాని పర్యటన ముగిసిన రెండు రోజులకు..**

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడానికి రెండు రోజుల ముందు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఫిబ్రవరి 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు మోదీ పర్యటన సాగింది. మోదీ పర్యటన ముగిసిన సరిగ్గా రెండు రోజులకు.. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్.. ఇరాన్‌పై దాడి చేసింది. ఈ విషయం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో ఇజ్రా యెల్ రాయబారి రూవెన్ అజర్ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న చర్చ, సోషల్ మీడియా ప్రచారాలపై స్పందించారు. రూవెన్ అజర్ మాట్లాడుతూ.. 'అదొక ఆపరేషనల్ అవకాశం మాత్రమే. ప్రధాని మోదీ వెళ్లిపోయిన తర్వాత ఆ అవకాశం వచ్చింది. మోదీ పర్యటన సందర్భంగా ఆయనతో దేశాభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడాము. ఈ విషయం గురించి ఆయనతో చర్చించలేదు. దాడులు చేస్తామని ఆ సమయానికి మాకు కూడా తెలీదు. మోదీ వెళ్లిపోయిన తర్వాత ఇరాన్‌పై దాడి చేయాలా? వద్దా? అన్నదానిపై నిర్ణయం తీసుకోవడానికి రెండు రోజుల సమయం పట్టింది. ఇరాన్‌పై దాడులకు ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం సెక్యూరిటీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆ తర్వాతే దాడులు జరిపాము. దాడులకు చాలా కాలం ముందునుంచే మేము అమెరికాతో సంప్రదింపులు జరుపుతూ ఉన్నాము. సరైన సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నాము' అని చెప్పుకొచ్చారు.

## ఈ నిర్ణయంతో అనేక మార్పులు వచ్చాయి : సీఎం చంద్రబాబు



**అమరావతి, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, మౌలిక సదుపాయాలు కల్పన ఊపందుకుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆయా అంశాలపై బుధవారం అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘంగా చర్చించారు. సీఎం చంద్రబాబు ఏమన్నారంటే.. విద్యా శాఖలో ఐటీని వినియోగించుకున్న అనంతరం ఏఐను సైతం వినియోగించుకుంటున్నారు. మధ్య తరగతి, పేద వారికి యూనివర్సియల్ హెల్త్ కవరేజి తేవడంతో పాటు ప్రతి ఒక్కరికి రూ. 2. 50 లక్షల ఇన్సురెన్స్ ఎన్డీఏ ప్రభుత్వం చేసింది. పేద వారికి వైద్యం కోసం ప్రతీ ఒక్కరికి రూ. 20 లక్షల వరకూ ఖర్చు చేయడానికి సిద్ధం. పీపీపీ కింద కాలేజీల నిర్మాణం చేస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిలు ఏర్పాటు చేస్తాం. పీపీపీ అంటే ప్రైవేట్ కాదు.. పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్ మాత్రమే. మాతృభాషలోనే ప్రాథమిక విద్య ఉండాలి.. అందుకే దానిని మనం ప్రోత్సహిస్తాం. గత పాలనలో చాలా పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి.. బ్రాండ్ పోతే చాలా కష్టం. ఆర్బీఐ ఇటీవల ఒక పబ్లికేషన్ ఇచ్చారు. అయితే దీని ప్రకారం మన రాష్ట్రంలో చిన్న పరిశ్రమలు తగ్గిపోయాయి. గత ప్రభుత్వం గంజాయిని ప్రోత్సహించింది.. ఒక్క డీఎస్సీ, ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగాలను కూడా కల్పించలేదు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చాం.. దాన్ని నిలబెట్టుకుంటాం. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని ఉద్యోగాలు కల్పించే కమిటీ చాలా బాగా పనిచేస్తోంది. టూరిజానికి పరిశ్రమల స్థాయి కల్పించాం. నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్క్ పెడుతున్నాం. ఎంఎస్ఎంఈలలో సుమారు 2.40 లక్షల వరకూ ఉద్యోగాలు వచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,500కు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. రాష్ట్రంలో ఇప్పటి వరకు 6,28,327 మందికి ఉద్యోగాలు ఇచ్చాం. 20 నెలల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు ఒకే మాటగా నిలబడ్డాం. ఒక రూపాయికి విశాఖలో భూమి కేటాయించాలన్నప్పుడు నేను ఆలోచించా. అయితే మొదట టీసీఎస్‌కు ఇచ్చాం. ఈ నిర్ణయంతో అనేక మార్పులు వచ్చాయి. గత 20 నెలల్లో అనేక కంపెనీలు విశాఖకు క్యూ కట్టాయి. ఆర్సెలర్ మిట్టల్ 69 వేల కోట్ల ఫేజ్ వన్‌ను ప్రారంభిస్తారు. అందుకు మార్చి 26న భూమి పూజ చేస్తాం. ఏప్రిల్ నెలలో విశాఖలో గూగుల్‌కు భూమి పూజ చేస్తాం. ఇకపై ఎవ్వరూ ప్రభుత్వం వద్దకు వచ్చే అవసరం లేకుండా వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. అతిథి దేవోభవ మన విధానం.... టూరిజం మా ప్రయారిటీ.

## తుమ్మిందపాలెంలో దారుణం

**చిత్తూరు, (రాజధాని వార్తలు):** చిత్తూరు గ్రామీణ మండలం తుమ్మిందపాలెంలో దారుణం జరిగింది. ఇద్దరి వ్యక్తులు మధ్య నగదు విషయంలో వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో సాయికుమార్ అనే వ్యక్తిని ఢిల్లీ బాబు నాటు తుపాకీతో కాల్చి హత్య చేశాడు. అనంతరం అతడు అక్కడి నుంచి పరారయ్యాడు. బుధవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు వెంటనే స్పందించి.. తాలుకా పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తుమ్మిందపాలెం గ్రామానికి చేరుకుని.. సాయికుమార్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చిత్తూరు జిల్లా ప్రభుత్వాసుపత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ఢిల్లీ బాబు కోసం పోలీసులు గాలిస్తున్నారు. మృతుడు సాయికుమార్ కుటుంబ సభ్యు లకు పోలీసులు సమాచారం ఇవ్వడంతో.. ప్రభుత్వాసుపత్రి వద్దకు వారు చేరుకున్నారు. పోలీసులు వారిని విచారిస్తున్నారు. సాయికుమార్, ఢిల్లీ బాబులకు గతంలో స్నేహం ఉందా? ఎప్పుటి నుంచి ఉంది. వీరి మధ్య నగదు వివాదం ఎందుకు వచ్చిందనే కోణంలో సాయికుమార్ కుటుంబ సభ్యులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో గళమెత్తిన కలం






















**విజయవాడ, (రాజధాని వార్తలు):** జర్నలిస్టుల పట్ల తమ ప్రభుత్వానికి సానుకూలతే ఉందని..వివిధ సందర్భాల్లో జిల్లాల్లో జర్నలిస్టు సంఘాల నాయకులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను చర్చిస్తుంటామని.. ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తుంటామని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కే పార్థసారథి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "చలో విజయవాడ" కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచీ చాలా పెద్ద సంఖ్యలో హాజరైన జర్నలిస్టులు మహాత్మాగాంధీ రోడ్డు రాఘవయ్య పార్క్ సెంటర్ నుండి తుమ్మల పల్లి కళాక్షేత్రం వరకు భారీ ర్యాలీ జరిగింది. అనంతరం తుమ్మల పల్లి కళాక్షేత్రంలో "ఫెడరేషన్" రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వెంకట్రావు అధ్యక్షతన సభ జరిగింది. రాష్ట్ర నాయకులు తెలిపిన ఆయా సమస్యలపై మంత్రి స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి యధాశక్తి కృషి చేస్తానని పేర్కొన్నారు. జర్నలిస్టుల ముఖ్య సమస్యలన్నింటినీ సీఎంతో చర్చించి పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. "జర్నలిస్టులను విస్మరించం.. నిర్లక్ష్యం చేయం" అని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్య బీమా పథకంలో అంతరం లేకుండా నిరవధికంగా కొనసాగేలా చూస్తానన్నారు. ఏడాదికి రెండుసార్లైనా జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలన్న విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ ఐఎంఏ, పెద్ద ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించి జర్నలిస్టులకు లబ్ధి కలిగేలా చూస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమ నిధిని పెంచి ఫలాలు అందేలా.. కార్యాచరణ ఆలోచిస్తామని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఈ పథకానికి తాను వ్యక్తిగతంగా ఐదు లక్షల రూపాయలు అందజేస్తానన్నారు. జర్నలిస్టులకు ఇళ్లు.. ఇంటి స్థలాల అభ్యర్థనను ప్రస్తావిస్తూ ఈ వరకే ఉన్న పథకంలో జర్నలిస్టుల్ని కలిపే విషయం సానుకూలంగా పరిశీలిస్తామన్నారు. జర్నలిస్టులపై దాడుల్ని ఖండించి తీరతామన్నారు. జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో ఉచితంగా అసెంబ్లీలో ప్రతిపక్షం లేకున్నా.. మీడియాలో వస్తున్న వివిధ సమస్యలను ప్రభుత్వం చర్చిస్తుంటుందని మంత్రి తెలిపారు. సోషల్ మీడియా, యూట్యూబ్ లలో తరచూ ఫేక్ న్యూస్ వస్తున్నందున మిగతా జర్నలిస్టుల మీద కూడా కొంత విముఖత లేకపోలేదన్నారు. అబద్ధాల.. తప్పుడు వార్తల విషయంలో ఉపేక్షించబోమని స్పష్టంచేశారు. దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాల కంటే ప్రజల సంక్షేమానికి ఎక్కువ మొత్తంలో కేటాయిస్తోంది ఆంధ్రప్రదేశేనని ఆయన చెప్పారు. "ఫెడరేషన్" ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ "సేవ్ జర్నలిజం.. ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్" అని జర్నలిస్టుల జాతీయ సంఘం పేర్కొన్న అంశాన్ని తొలుత ప్రస్తావించారు. తమ సంఘంలో 7 వేల మందికి పైగా సభ్యులున్నారంటూ వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరించారు. జర్నలిజం వృత్తి పెద్ద ప్రమాదంలో పడింది. జర్నలిస్టులకున్న కొద్దిపాటి చట్టాలను కూడా కేంద్రం రద్దు చేసింది. మాకు ఏ సదుపాయాలున్నాయో తెలియదు. జర్నలిస్టుల పరిస్థితులు అన్నింటినీ అధ్యయనం చేసేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది అని ఆంజనేయులు పేర్కొన్నారు. కొన్ని వార్తలు విషయంలో అప్పుడప్పుడు రాజకీయ నాయకులు మరికొన్ని సంఘ వ్యతిరేక శక్తుల నుండి దాడులు ఎదుర్కొన్న సందర్భాలు గతంలో ఉంటే ఇప్పుడు అధికారుల నుండే జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయి. కేసులు పెడుతున్నారు. నోటీసులు ఇస్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలకు రూ. 3 వేల చొప్పున మూడు సంవత్సరాల పాటు పరిహారం అందించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కనీసం ఒక్క వృద్ధాశ్రమాన్ని జర్నలిస్టుల కోసం కేటాయించాలని ఆంజనేయులు అభ్యర్థించారు. దేశంలో 18 రాష్ట్రాల్లో పెన్షన్ ఇస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం వెయ్యి.. 1200 మించి రిటైర్డ్ జర్నలిస్ట్స్ ఉండరు. నెలకు కొంత మొత్తం పెన్షన్‌గా ఇస్తే అదో సామాజిక భద్రతగా ఉంటుంది. మన రాష్ట్రంలో కూడా పెన్షన్ అమలు చేయాలని కోరుతున్నామని వెంకటరావు తన అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు. చాలాకాలంగా జర్నలిస్టుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. అందరి సమస్యలూ జర్నలిస్టులు వెలికితెస్తారు...మరి వారి సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదు అని ఆవేదన వ్యక్తంచేశారు. జర్నలిస్టుల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. వాటి పరిష్కారం కోసం పలుమార్లు మంత్రికి, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చాం. ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయని పేర్కొన్నారు. తొలుత "ఫెడరేషన్" ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎం.బి.నాథన్ స్వాగతం పలుకుతూ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ప్రధానంగా 14 సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కలిమిశ్రీ నాయకులను వేదికపైకి ఆహ్వానించారు. "ఫెడరేషన్", ఏపీ బీజేఏ, ఎన్ఏజే నాయకులు కొండయ్య, అమరయ్య, ఎం.శ్రీనివాసరావు, మంజరి, శాంతిశ్రీ, శీనుబాబు.. ఇంకా ఆ సంఘాల జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు వేదికను అలంకరించారు. మంత్రికి ఆయా సమస్యలను వివరిస్తూ ఆ సంఘాల రాష్ట్ర నాయకులు వినతిపత్రం అందించారు. తొలుత "కళారత్న" నాట్యగురు భాగవతుల సౌమ్య శిష్యులు ప్రదర్శించిన నృత్యాలు ఆహూతుల్ని విశేషంగా అలరించాయి. సౌమ్యను మంత్రి ద్వారా సన్మానించారు. నర్తకీమణులకు సర్టిఫికెట్లు అందించారు. ప్రజానాట్యమండలి గాయకులు అనిల్, కవి, అప్పన్న పాడిన అభ్యుదయ గీతాలు అలరించాయి.

**అద్భుత ప్రదర్శన**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ నుండి పెద్ద సంఖ్యలో "ఛలో విజయవాడ" కార్యక్రమానికి విచ్చేశారు. కొన్ని జిల్లాల నుండి వేకువజామనే నగరానికి చేరుకున్నారు. బస్సులు, రైళ్లు, కార్లు తదితర మార్గాల ద్వారా ర్యాలీకి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. 11 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని నిర్వాహకులు ప్రకటించినా పది గంటలకే చేరుకోనారంభించారు. 11:30 గంటల వరకు ఆయా జిల్లాల నుండి జర్నలిస్టులు వస్తూనే ఉన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.. పెన్షన్ సదుపాయం కల్పించాలి.. మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలి..జర్నలిస్టులకు వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలి.. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి తదితర నినాదాలతో మహాత్మా గాంధీ రోడ్డు మారుమోగింది. పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినప్పటికీ రద్దీని అదుపుచేయడానికి.. ట్రాఫిక్ ను క్లియర్ చేయడానికి అనివార్యంగా రోప్ పార్టీని ఏర్పాటు చేయాల్సొచ్చింది. ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ర్యాలీ చేయడం ఇటీవల కాలంలో ఇదే పేర్కొనదగినది.

ర్యాలీకి సిఐటియు రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి తదితరులు మద్దతు పలికారు. ఫెడరేషన్ రాష్ట్ర నాయకులతోపాటు ఆయా జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు.. కార్యవర్గాలు.. ఇతర సభ్యులు.. మహిళలు సహా పెద్ద సంఖ్యలో పాల్గొనడం నగర ప్రజానీకాన్ని అబ్బురపరిచింది.

# ఆట, పాటల పోటీలతో మొదలైన ఏపీ జేఏసీ అమరావతి మహిళా దినోత్సవ వేడుకలు





**విజయవాడ, (రాజధాని వార్తలు):** మార్చి 7న విజయవాడలో ఏపిజేఏసి అమరావతి స్టేట్ ఉమెన్ కమిటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు మహిళా ఉద్యోగులంతా పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఏపీజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోసియేట్ చైర్మన్ టి.వి.ఫణిపేర్రాజు, కోశాధికారి తిమ్మసర్తి నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవం కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాకుండా మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, గౌరవం వంటి అంశాలపై సమాజంలో చైతన్యం కలిగించే ఉద్యమ దినమని పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, నాయకత్వ రంగాల్లో మరింత ముందుకు రావాలంటే ప్రభుత్వ విధానాలు బలపడాల్సిన అవసరం ఉందని, అందుకు మహిళల ఐక్యత అత్యంత కీలకమని బొప్పరాజు తెలిపారు.

**నేడు, రేపు సబ్ కలెక్టర్ కార్యాలయ (మాంటిసోరి కళాశాల) ప్రాంగణంలో ఆట, పాట, డాన్స్ పోటీలు**

ఈ రోజు, రేపు విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ (మాంటిసోరి కళాశాల) ప్రాంగణంలో రెండు రోజుల పాటు వివిధ ఆటలు, పాటలు, డాన్స్‌లలో పోటీలు జరుగుతాయని అన్నారు.

**నేటి పోటీలు:**

ఇందులో భాగంగా ఈ రోజు విజయవాడ, గుంటూరు లోని వివిధ శాఖాధిపతి మరియు ఎన్టీఆర్ జిల్లా కార్యాలయాలనుండి అధిక సంఖ్యలో నేడు మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు. ఇందులో ప్రధానంగా క్యారమ్స్, షటిల్, చెస్ లాంటి ఇండోర్ గేమ్స్‌తో పాటు, లెమన్స్పూన్, మ్యూజికల్ చైర్, స్కిప్పింగ్, బాల్ గేమ్స్, కప్ బెలూన్, తదితర పోటీలలో పాల్గొన్నారు. ఈ రోజు జరిగిన ఆటలలో మహిళా ఉద్యోగినులు అందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే రేపు పాటలు, డాన్స్, మ్యూజికల్ చైర్, రంగోలి, పొడుపు కథలు తదితర పోటీలు రేపు నిర్వహించబడతాయి.

**ప్రైజులు:**

అన్ని రకాల ఆట, పాట, డాన్స్ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు అన్ని రకాల ఆట, పాట, డాన్స్ పోటీలకు ఇస్తారు.

**7న రాష్ట్ర స్థాయి మహిళా దినోత్సవ వేడుకలు**

మార్చి 7న జరిగే రాష్ట్ర స్థాయి మహిళా దినోత్సవ వేడుకల్లో విజయవాడ, గుంటూరులోని వివిధ శాఖాధిపతి మరియు ఎన్టీఆర్ జిల్లా కార్యాలయాల మహిళా ఉద్యోగినులంతా అధిక సంఖ్యలో పాల్గొని మహిళా ఐక్యతను చాటి, రాష్ట్ర స్థాయి మహిళా దినోత్సవ వేడుకలు–2026 జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబును కలిసిన తెలుగు మహిళా విభాగం ప్రత్తిపాడు నియోజకవర్గం అధ్యక్షురాలు యడ్లపల్లి వాణి



**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు యడ్లపల్లి వాణి బుధవారం అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన విప్లవాత్మక మహిళా సంక్షేమ, సాధికారత పథకాలపై ఆమె ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా యడ్లపల్లి వాణి మాట్లాడుతూ.. మహిళలను కేవలం వంటింటికే పరిమితం చేయకుండా, వారిని ఆర్థిక స్వావలంబన దిశగా తీసుకెళ్లే దృఢ సంకల్పంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందని కొనియాడారు. ముఖ్యంగా మహిళల విద్య, వివాహ భద్రత, ఉపాధి, డిజిటల్ సాధికారత మరియు ఆరోగ్య పరిరక్షణ వంటి కీలక రంగాలకు పెద్దపీట వేస్తూ ప్రవేశపెట్టిన పథకాలు మహిళా లోకానికి కొండంత అండగా నిలుస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

**చర్చించిన ప్రధాన అంశాలు:**

ఎన్టీఆర్ విద్యాలక్ష్మి & ఎన్టీఆర్ కల్యాణలక్ష్మి: పేద విద్యార్థినులకు విద్యను, యువతులకు వివాహ భద్రతను అందించే పథకాల అమలు.

డిజిటల్ సాధికారత: మహిళలకు ఉచిత స్మార్ట్‌ఫోన్ల పంపిణీ ద్వారా ఆధునిక సాంకేతికతను చేరవ చేయడం.

ఉపాధి అవకాశాలు: ఉచిత కుట్టు యంత్రాల పంపిణీ, నైపుణ్య శిక్షణ మరియు మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు.

ఆరోగ్యం: బాలికలు మరియు మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు.

ప్రత్తిపాడు నియోజకవర్గంలో మహిళా సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలులో స్థానిక ఎమ్మెల్యే సమన్వయం, సహకారం ఎంతో కీలకమని ఆమె ముఖ్యమంత్రికి వివరించారు. మహిళల శక్తివంతీకరణ ద్వారానే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి విశ్వసిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న ఈ ఫలాలను ప్రతి అర్హురాలికి చేరేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా కృషి చేస్తామని యడ్లపల్లి వాణి స్పష్టం చేశారు.

# ఏపీ.టీ.ఎఫ్ 1938 ఆధ్వర్యంలో వివిధ సమస్యలపై నిరసన

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని కలెక్టర్ కార్యాలయం నందు మంగళవారం ఏపీ. పీ.టి.ఎఫ్ ఆధ్వర్యంలో పెండింగ్ సమస్యల పరిష్కారానికై పోరుబాట మన ఉపాధ్యాయ శ్రేణులు సమస్యలపై ధర్నా చేయడం జరిగింది ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు మరియు ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యలతో సతమతమవుతున్న వేళ పలు దఫాలు ప్రభుత్వానికి అధికారులకు ప్రాతినిధ్యం చేసినా కూడా ఫలితాలు లేని పరిస్థితి కనబడుతున్నది పతనమవుతున్న రూపాయి విలువ పడిపోతున్న నిజవేతనాల వలన వేతన సవరణ చేయాలని ఏపీ.టీఎఫ్ డిమాండ్ చేస్తున్నది. 2023 జులై నాటికి 12వ పిఆర్సి అమలు కావలసి ఉండగా రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ కనీస వేతన సవరణ సంఘాన్ని కూడా ఏర్పాటు చేయకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను తీవ్రంగా కలిసి వస్తున్నది ఈ ధర్నాలో రాష్ట్ర బాధ్యులు జిల్లా బాధ్యులు మండల బాధ్యులు సభ్యులు అనేకమంది పాల్గొని మాట్లాడడం జరిగింది. ఈ సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి సురేందర్ రెడ్డి, షేక్ రియాజ్, కృష్ణారెడ్డి, జనార్ధన్ సుంకు వెంకటేశ్వర్లు, బి కోటేశ్వరరావు, సోమా పద్మా రత్నం, రాము సాయికుమార్, విజయలక్ష్మి భారతి, శ్రీనివాసులు, అందరూ పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

# ఫ్యామిలీ డేటాబేస్ రూపొందించాలి : చంద్రబాబు



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఎఫ్‌బీఎంఎస్)పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలోని తన చాంబర్‌లో సమీక్ష జరిపారు. ఫ్యామిలీ ఐడీ, ఆధార్ నెంబర్, రైస్ కార్డ్ ఐడీ, విద్యార్హతలు, వృత్తి, మొబైల్ నెంబర్, చిరునామా, వ్యవసాయ భూమి, అర్బన్–రూరల్ ప్రాపర్టీ వంటి మొత్తం 26 ఆట్రిబ్యూట్స్‌తో ఫ్యామిలీ డేటాబేస్ రూపొందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎస్‌జీఎస్‌డబ్ల్యు, డిస్కమ్స్, ఎంఏయూడీ, వెబ్‌ల్యాండ్, వాహన్, హెచ్‌ఆర్ఎంఎస్, సీబీడిటీల, పంచాయతీరాజ్, మార్క్‌ఫెడ్ వంటి శాఖల నుంచి సేకరించిన సమాచారాన్ని ఇందులో పొందుపరచాలని సూచించారు. ఇప్పటికే 82 శాతం సమాచారం ఉందని, వచ్చే ఏప్రిల్ 30 నాటికి 90 శాతం డేటాబేస్ సిద్ధం చేస్తామని అధికారులు తెలిపారు. అయితే ప్రభుత్వంలోని అన్ని శాఖల దగ్గర ఉన్న డేటాబేస్ సమీకృతం చేయాలని, అప్పుడు కచ్చితత్వం పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ కార్డు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా అధికారులు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు.

# మాది పాలు.. తేనె సంబంధం

**- డీకే శివకుమార్ ఫోన్ నేనెందుకు ట్యాప్ చేస్తా..? - కేంద్ర మంత్రి కుమారస్వామిపై సీఎం సిద్ధరామయ్య ఆగ్రహం**



**బెంగళూరు:** డీకే శివ కుమార్‌తో తనది పాలు, తేనె సంబంధం అని తమ నెవరూ విడదీయలేరని సీఎం సిద్ధరామయ్య అన్నారు. ఉపముఖ్యమంత్రి డీకేపై నిఘా పెట్టేందుకు ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని ప్రతిపక్షనేత అశోక్, కేంద్రమంత్రి కుమారస్వామి ఆరోపణలపై సీఎం మండిపడ్డారు. తానెందుకు డీసీఎం ఫోన్ ట్యాప్ చేస్తానన్నారు. మేమిద్దరం బాగున్నామని, మా బంధం చెడపకండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను దొంగనై ఇతరులను నమ్మడం లేదనే సామెతలా....ఇవో అసంతృప్తి వ్యాఖ్యలన్నారు. ఆరోపణలపై మంగళవారం సీఎం ఒక ప్రకటన విడుదల చేశారు. తనతో డీకే శివకు మార్ సంబంధం బాగుందని, వారు ఎంతగా పులుపు నింపాలన్నా సాధ్యం కాదని, మాది పాలూ, తేనెలాంటి సంబంధం అన్నారు. ఆరోపణలు చేసినవారు ఒకరు ముఖ్యమంత్రి, మరొకరు డీసీఎం, హోం మంత్రిగా వ్యవహరించిన వారన్నారు. ఇంటెలిజెన్స్ వారి పాలనలోనూ ముఖ్యమంత్రి వద్దే ఉండేదని, ప్రస్తుత ఆరోపణలు వారి అనుభవమా అని ప్రశ్నించారు. మాది ప్రజాస్వామ్యం కల్గిన కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రధాని ఎదుట నోరు తెరిచేందుకు, కా ళ్లు, చేతులు వణికేలాంటి బీజేపీ కాదని, కుటుంబ ఆధిపత్యం కల్గిన జేడీఎస్ కూడా కాదన్నారు. మా ఎమ్మెల్యేలు ఎవరూ నాకూ లేదా డీసీఎం డీకే శివకుమార్‌కు అనుచరులు కాదని, అందరూ కాంగ్రెస్ వారే అన్నారు. పార్టీ క్రమశిక్షణకు అనుగుణంగా వ్యక్తిగత అభిప్రాయంతోపాటు విందుల్లో పాల్గొనే స్వాతంత్ర్యం వారికి ఉందన్నారు. మా పార్టీ అధిష్ఠానం నిర్ణయాన్ని నేను లేదా డీకే శివకుమార్ శిరసా వహిస్తామన్నారు. శివకుమార్ ఒక క్రమశిణ కల్గిన కాంగ్రెస్ వాది అని, తప్పుడు కేసులతో జైలుకు పంపినా భయపడింది లేదన్నారు. ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నా కాంగ్రెస్ వారికి కట్టుబడ్డారన్నారు. ఆపరేషన్ కమల, రిసార్టు రాజకీయాలు, తప్పుడు ఆరోపణలు ఎవరి కాలంలో జరిగాయనేది పరిశీలించుకోవచ్చునన్నారు. 2018లో కుమారస్వామి సీఎంగా ఉన్నప్పుడు ఆదిచుంచనగిరి మఠా ధిపతి నిర్మలానంద నాథస్వామి ఫోన్ ట్యాపింగ్ చేశారని, ప్రస్తుత రాజకీయ మిత్రుడు విజయేంద్ర ఆరోపించారన్నారు. దర్యాప్తు చేసిన సీబీఐ కేవలం ఒక స్వామిజీది కాదని, ఏడుగురు మఠాధిపతుల ఫోన్లు ట్యాపింగ్ అయినట్టు తెలిపిందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు సీఐబీ, ఐటీ, ఈడీలను దుర్వినియోగం చేశారనే ఆరోపణలు ఎవరికి ఉన్నాయన్నారు. కుమారస్వామికి ఈ గూఢచర్య పాఠాలు తండ్రి చెప్పి ఉండవచ్చునన్నారు. దేవేగౌడను కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రిని చేస్తే అప్పటి పార్టీ అధ్యక్షుడు సీతారాం కేసరికి వ్యతిరేకంగా గూఢచర్యం జరిపినందుకే కాంగ్రెస్ మద్దతు ఉపసంహరించుకుందన్నారు. కుమారస్వామి, అశోక్ కుట్రపూరిత రాజకీయాలు మానుకోవాలన్నారు.

# 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాలికలు, యువతులకు దేశవ్యాప్త క్రీడా పోటీలు

**- దేశంలో 250 ప్రాంతాలు ఎంపిక, ఏపీ నుంచి 8 జిల్లాల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్న మై భారత్ ఆంధ్రప్రదేశ్**




**విజయవాడ, (రాజధాని వార్తలు):** మహిళలను క్రీడల్లో భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో కేంద్ర యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ ఈ ఏడాది 08 మార్చిన అంతర్జాతీయ మహిళా దినోత్సం సందర్భంగా "అస్మిత" అనే కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున క్రీడ పోటీలను నిర్వహిస్తున్నట్లు మై భారత్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆసుమన్ ప్రసాద్ దాస్ తెలిపారు. ఈ రోజు (04 మార్చి 2026) ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో విజయవాడ కార్యాలయంలో రాష్ట్ర స్థాయి విలేకర్ల సమావేశం నిర్వహించారు. మహిళలను గౌరవించడం మన దేశ సంప్రదాయమని.. దానికి కొనసాగింపుగా క్రీడల్లోనూ వారి భాగస్వామ్యం పెంచేలా, మరింత మంది బాలికల్ని క్రీడల వైపు ప్రోత్సహించేలా చేయడమే అస్మిత కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో పాల్గొనే వారు.. తర్వాతి తరాలకు కూడా ఆ క్రీడా స్ఫూర్తిని తీసుకెళతారని డైరెక్టర్ ప్రసాద్ దాస్ అన్నారు. "అస్మితా" కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 250 ప్రాంతాల్లో నిర్వహించనుండగా.. ఆంధ్రప్రదేశ్‌లోని 8 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని చిత్తూరు, తూర్పు గోదావరి, గుంటూరు, కృష్ణా, కర్నూలు, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో ఈ మహిళా క్రీడలను నిర్వహించనున్నారు. ఇందులో ప్రధానంగా అథ్లెటిక్స్ విభాగంలో 100 మీ.. 200 మీ., 400 మీ. పరుగు పోటీలు, క్రీడల్లో పాల్గొనే వారిని ఉత్సాహపరిచేలా టగ్ ఆఫ్ వార్ వంటి వినోదాత్మక క్రీడలు ఉండనున్నట్లు వివరించారు. ఈ క్రీడల్లో పాల్గొనే 13–28 ఏళ్ల వయస్సు గల బాలికలు, యువతులు అర్హులని వెల్లడించారు. పోటీల్లో పాల్గొనాలనుకునే వాళ్లు తప్పనిసరిగా ఆధార్ కార్డు, 10వ తరగతి సర్టిఫికేట్, జనన ధృవీకరణ సర్టిఫికేట్ ధృవీకరణ చేస్తారు. పట్టణ, నగర, గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలు, యువతుల్లో ఫిట్నెస్, చురుకైన జీవనశైలిని పెంపొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అస్మితా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు మై భారత్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, డిజిటల్ సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు జిల్లా యువజన వ్యవహారాల అధికారి సుంకర రాము తెలిపారు.

# వైసీపీ ప్రభుత్వ తీరుతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది : లోకేశ్



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని ఐటీ కంపెనీలపై గత వైసీపీ ప్రభుత్వం యుద్ధం చేసిందని.. అందువల్ల ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. 2014 – 19 మధ్య ఏపీకి వచ్చిన కంపెనీలు వెనక్కి వెళ్లిపోయాయన్నారు. బుధవారం అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. ఫార్చ్యూన్ 500లోని ఒక కంపెనీని విశాఖ పట్నంలో ఏర్పాటు చేస్తే.. వారిని సైతం వెళ్లగొట్టిందంటూ వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టెర్రరిజం మాదిరిగా వ్యవహరించి కంపెనీలను పంపించారంటూ ఆ పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. తాము మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. సదరు కంపెనీలతో మాట్లాడితే గత అనుభవాలను చెప్పి.. వారు ఆందోళన వెలిబుచ్చారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో వారిని ఒప్పించి కంపెనీలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. 8 రకాల పాలసీలు తీసుకు వచ్చి కంపెనీలకు మార్గం సుగమం చేశామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సభలో లేకుండా బయట ఏదేదో ఆరోపణలు చేస్తున్నారంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా లోకేశ్ ఎండగట్టారు. నానో కంపెనీ ఏర్పాటుపై పశ్చిమ బెంగాల్‌లో పెద్ద ఎత్తున ఆందోళన జరిగితే.. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్న గుజరాత్‌కు ఆ సంస్థను ఆహ్వానించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రస్తావించారు. తద్వారా గుజరాత్‌లో ఆ పరిశ్రమ ఏర్పాటైందన్నారు. దీంతో గుజరాత్‌లో ఆ సంస్థ ఆర్థిక కార్యకలాపాలు జోరందుకున్నాయని వివరించారు. ఇదే అంశాన్ని తాము స్ఫూర్తిగా తీసుకున్నామని పేర్కొన్నారు. వివిధ సంస్థలకు రూపాయికి భూములు ఇవ్వడంపై అనవసర ఆరోపణలు చేస్తున్నారంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ తూర్పారబట్టారు.

# రాజీనామా దిశగా నితీశ్ కుమార్.. రాజ్యసభలో అడుగుపెట్టే అవకాశం




**పట్నా:** బిహార్ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేసి రాజ్యసభలో అడుగుపెట్టే అవకాశాలున్నాయని, అలాగే నితీశ్ తనయుడు నిషాంత్ కుమార్ బిహార్ ఉప ముఖ్యమంత్రి అవుతారని ప్రచారం జరుగుతోంది. తద్వారా నితీశ్ కుమార్ స్థానంలో బీజేపీ తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిగా నియమించే అవకాశం ఉందని చెబుతున్నారు. కాగా, నిషాంత్ కుమార్‌ను రాజ్యసభకు నామినేట్ చేయవచ్చనే ప్రచారం కూడా ఇంతకుముందు జరిగింది. అయితే ఇంతవరకూ ఆయన అభ్యర్థిత్వానికి సంబంధించి ఎలాంటి డాక్యుమెంట్లు సిద్ధం కాలేదు. నిషాంత్ కుమార్ యాక్టివ్ పాలిటిక్స్‌లోకి అడుగుపెట్టడం

సమావేశంలో కేంద్రంలో నితీశ్ ప్రధాన పాత్ర పోషించడానికి అంగీకరించే విషయంపై చర్చ జరగవచ్చని తెలుస్తోంది. ఇటీవల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200 సీట్లకు

# శ్రీనివాసరావు కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్



**అల్లవరం, (రాజధాని వార్తలు):** ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో రేవు శ్రీనివాసరావు కుమారుడు దినేష్ కుమార్ మృతి చెందగా పుత్ర వియోగంతో బాధ పడుతున్న శ్రీనివాసు కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. అల్లవరం మండలం గోడి గ్రామ కమిటీ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు రేవు శ్రీనివాసరావు కుమారుడు దినేష్ కుమార్ సోమవారం రాత్రి అమలాపురం ఎత్తు రోడ్డు సమీపంలోజరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. జరిగింది. దినేష్ కుమార్ అకాల మృతికి ప్రగాఢ సానుభూతిని, సంఘీభావాన్ని వ్యక్తం చేసి శ్రీనివాసరావు కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని ఇజ్రాయిల్ అన్నారు. దినేష్ కుమార్ మృతదేహాన్ని వైఎస్ఆర్సిపి నేతలు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి పార్టీ ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, అల్లవరం మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఇళ్ళ శేషగిరిరావు, మండలం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ, వైస్ ఎంపీపీ వడ్డీ గంగాభవాని, గ్రామ సర్పంచ్ తోట శ్రీదేవి, తోట నరసింహారావు, జల్లి ఏడుకొండలు, పల్లి జేమ్స్, సీత బాబురాజు, వర్ధనపు కృష్ణ, కడలి ప్రసాద్, దొమ్మేటి వెంకటేశ్వరరావు, రేవు సుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# తల్పగిరి రంగనాథ స్వామి ఆలయ కమిటీల్లో అన్యమతస్తులను తొలగించాలి

## - హిందూ సంఘాల ఐక్య వేదిక డిమాండ్

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** దేశంలోనే చారిత్రాత్మకమైన నెల్లూరు రంగనాథ స్వామి ఆలయ ఉత్సవ కమిటీల్లో అన్యమతస్తుల నియమించడం సిగ్గుచేటని చత్రపతి శివాజీ సేన అధ్యక్షులు కాకు మురళి రెడ్డి అన్నారు. ఈ మేరకు హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ సహాయక కమిషనర్ జనార్దన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు శివాజీ సేన అధ్యక్షులు, కాకు మురళి రెడ్డి, హిందూ చైతన్య వేదిక నాయకులు పీజీ మహేష్, విశ్వహిందూ పరిషత్ నాయకులు శశికుమార్ మాట్లాడుతూ లక్షలాది మంది హిందువుల మనోభావాలు గాయపరిచేలా కమిటీల్లో వేయడానికి హిందువులే లేరన్నట్టు ఇతర మతాలకు చెందిన వారిని చారిత్రాత్మక ఆలయ ఉత్సవ కమిటీలలో నియమించడం దేవాదాయ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షాత్తు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నెల్లూరు జిల్లాలో.. మున్సిపల్ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరు నగర నియోజకవర్గంలో ఉన్న ఆలయాల పరిస్థితే ఈ విధంగా ఉంటే మరి మిగతా ఆలయాల్లో నియామకాల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం కట్టుబడి ఉన్నామని ఓవైపు కూటమి ప్రభుత్వ పెద్దలు చెబుతుంటే దేవాదాయ శాఖ మాత్రం అన్యమతస్తులను హిందూ ఆలయ కమిటీల్లో చొప్పించే




ప్రయత్నం చేయడం దుర్మార్గమైన చర్య అని వారు మండిపడ్డారు. 24 గంటల్లో ఆలయ ఉత్సవ కమిటీలో నియమించిన కుండా శైలజ అనే మహిళను తొలగించాలని, అలా అన్యమతస్తుల తొలగింపు ప్రకటన రాకపోతే స్వామివారి రథోత్సవం నాడే ఆలయాల పవిత్రత కాపాడుకోవడం కోసం ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం అవుతామని వారు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక నాయకులు నాగ శ్రీనివాస్, కనగలూరు వెంకటేశ్వర్లు స్వామి, రామాంజనేయులు, మోహన్, కుంకు బాలాజీ, విశ్వ హిందూ పరిషత్ ఏవీఆర్.మోహన్ రావు, శివాజీ సేన రూపీనేని విజయ్, యస్వంత్ వేదవ్యాస్, నాగుల బాలాజీ, హరి, శివ శంకర్, బీజేపీ మధు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పారిశుధ్య మెరుగుకు కృషి...!



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లాలో పట్టణాలు, ప్రధాన రహదారుల్లో, గ్రామాల్లో పారిశుధ్య మెరుగుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా మంగళవారం చేపట్టిన "ప్రత్యేక సానిటే షన్ డ్రైవ్"ను జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. తొలుత ఆయన కాకినాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ – సామర్లకోట కెనాల్ రోడ్డులో చేపట్టిన ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను మున్సిపల్ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. రోడ్డుకు ఇరుపక్కల పేరుకుపోయిన చెత్త, మట్టి దిబ్బలను తొలగించే పనులను కార్పొరేషన్ అధికారులు చేపట్టారు. ఇంద్రపాలెం వంతెన నుంచి ప్రతాప్ నగర్ బ్రిడ్జి వరకు ఉన్న కెనాల్ రోడ్డుకు ఇరువైపుల శుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. జేసీబీలు, బ్లేడ్ ట్రాక్టర్ల సహాయంతో చెత్త, మట్టిని తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో పట్టణ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరిచే లక్ష్యంతో పరిశుభ్రతపై ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా ఇంద్రపాలెం, కాకినాడ – సామర్లకోట కెనాల్ రోడ్డు, ప్రతాప్ నగర్ బ్రిడ్జి వరకు ఉన్న ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఈ పనులు సక్రమంగా జరిగేలా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా జేసీ అధికారులకు సూచించారు. కెనాల్ రోడ్డుపై రాత్రివేళల్లో కొంతమంది చెత్తను తీసుకొచ్చి పారేస్తున్నారని ఆయన అన్నారు. ఇకపై అలా ఎవరైనా చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రివేళ గస్తీ ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పిఠాపురం, గొల్లప్రోలు, పెద్దాపురం, సామర్లకోట, పట్టణాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను సంబంధిత మున్సిపల్ కమిషనర్లతో కలిసి జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడి పనుల వివరాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమలో కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కెటి సుధాకర్, ఎస్ఈ పి వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డా. పృథ్వీ చరణ్, పిఠాపురం కమిషనర్ కనకారావు, ఇతర పట్టణ కమిషనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి అడ్డుపడద్దండి : టిడిపి నాయకుడు రాజశేఖర్ రెడ్డి







**రేణిగుంట, (రాజధాని వార్తలు):** ఇటీవల పత్రికల్లో ప్రచురితమైన పద్మావతి నగర్ భూములపై వచ్చిన వార్తలను ఖండిస్తూ జిపాళ్యం టీడీపీ నాయకుడు రాజశేఖర్ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మావతి నగర్‌లోని 4.21 ఎకరాల భూమి విషయంలో వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడం సరికాదని ఆరోపించారు. పద్మావతి నగర్ ప్రాంత అభివృద్ధి కోసం గతంలోనే సంబంధిత శాఖల వద్ద గ్రీవెన్స్ అర్జీలను ఇచ్చామన్నారు. ప్రభుత్వ భూములపై అక్రమాలు జరుగుతున్నట్లు ప్రచారం చేయడం అవాస్తవమని, వాస్తవానికి అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ప్రాంత ప్రజలకు రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

ఈ విషయంలో రాజకీ య లబ్ధి కోసం తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సరికాదని విమర్శించారు. సంబంధిత అధికా రులు వాస్తవ పరిస్థితిని పరిశీలించి నిజాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. పద్మావతి నగర్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రజల్లో అపోహలు సృష్టించే కథనాలను నమ్మవద్దని రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక టీడీపీ నాయకులు, స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

# 48వ వార్డులో గత 10 రోజుల నుంచి విస్తృత పర్యటనలు చేస్తున్న గంకల కవిత అప్పారావు యాదవ్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** గ్రేటర్ విశాఖ 48వ వార్డు పరిధిలో పలు ప్రాంతాలలో గత 10 రోజుల నుంచి 48వ వార్డ్ కార్పొరేటర్, భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పా రావు యాదవ్ విస్తృత పర్యటనలు చేస్తు ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారు. మంగళవారం నాడు వార్డులో గ్రామస్తులతో కలిసి ఉదయం నుంచే గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో పర్యటన చేసారు. ఈ సందర్భంగా వార్డులో గల పలు అభివృద్ధి కార్యక్రమాలను నేరుగా అధికారులు, కాంట్రాక్టర్లు, ప్రజలతో కలిసి పరిశీలించి అభివృద్ధి పనులలో నాణ్యత పరమైన లోపాలు లేకుండా నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఇందులో భాగంగా నూతనంగా వార్డుకు కేటాయించిన వీధి దీపాలను వార్డులో ఇందిరా నగర్ –1, జై భారత్ నగర్, బాపూజీ నగర్‌లో ఆవశ్యకత ఉన్న చోట ఏర్పాటు చేశారు. అనంతరం వార్డులో గల శ్రీనివాస్ నగర్‌లో ఉన్నటువంటి చెత్తను పారిశుధ్య కార్మికులతో కలిసి మెగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శుభ్రపరిచే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ వార్డులో గల పలు ప్రాంతంలో గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు పర్యటన చేయడం జరిగిందని, పలు ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని, వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రజలతో కలిసి పరిశీలించి అభివృద్ధి పనులలో నాణ్యత పరమైన లోపాలు లేకుండా నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించడం జరిగిందని, ఇందులో భాగంగా వార్డు ప్రజల నుంచి వినతలు స్వీకరించినట్లు తెలిపారు. అనంతరం వార్డులో ఇందిరా నగర్ –1, జై భారత్ నగర్, బాపూజీ నగర్‌లో నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ వచ్చిన పిర్యాదు మేరకు నూతన వీధి దీపాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. శ్రీనివాస్ నగర్‌లో చెత్త పేరుకుపోయి దోమలు అధికంగా పెరుగుతున్నాయని వచ్చిన పిర్యాదు మేరకు పారిశుద్ధ కార్మికులతో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి చెత్తను తొలగించినట్లు తెలిపారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలపడం జరిగిందని మరియు కొన్ని నేరుగా సమీక్షించి సమస్య నెరవేర్చడం జరిగిందని అన్నారు. వార్డ్ ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని అన్నారు. వార్డ్ ప్రజలు పిర్యాదు పట్ల, అభివృద్ధి కార్యక్రమాల పట్ల మహిళ కార్పొరేటర్‌గా ముందుకు వచ్చి అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టి నిరంతరం శ్రమిస్తున్న వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు యాదవ్ కృషి పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# సీనియర్ కార్యకర్త కుటుంబానికి వాసుపల్లి రూ.5000 చేయూత

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** దక్షిణ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ సేవలు నిరంతరం కొనసాగుతున్నాయి. తన సేవా కార్యక్రమంలో భాగంగా 35వ వార్డులో సీనియర్ కార్యకర్త సిమ్మ పుష్ప కుటుంబానికి వాసుపల్లి గణేష్ కుమార్ సొంత నిధులతో రూ. 5000 రూపాయలు చేయూతనందించారు. 35వ వార్డు అధ్యక్షుడు అలుపన కనకారెడ్డి ద్వారా విషయం తెలుసుకొని వైసిపి సీనియర్ కార్యకర్త పుష్ప భర్త సిమ్మ శ్రీను హార్ట్ ఎటాక్, షుగర్ వ్యాధితో ఇబ్బంది ఎదుర్కొంటున్న నేపథ్యంలో వార్డు వైసీపీ శ్రేణులతో కలసి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మెడికల్ ఖర్చులకు సాయం అందించి భరోసా కల్పించారు. కాసేపు వారితో మాట్లాడి ధైర్యం అందించారు. నియోజకవర్గంలో ప్రజలతో పాటు తనతో నడిచే వైసీపీ శ్రేణులకు కష్టమంటే తోడుండే నాయకుడు వాసుపల్లి గణేష్ కుమార్ అని పలువురు ప్రశంసిస్తున్నారు. సొంత నిధులతో అధికారంలో లేకున్నా కూడా సేవలు కొనసాగిస్తున్న ఏకైక నాయకుడు తమ వాసుపల్లి గణేష్



కుమార్ అని దక్షిణ శ్రేణులు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సిటీ సెక్రెటరీ, అబ్బిరెడ్డి ఆది విష్ణు రెడ్డి, గంగాధర్, కర్రీ రాము, నాగిరెడ్డి, ఈశ్వరరావు, పోలవరపు రమణమ్మ, పిల్లి నగేష్, దేవర రాజు, పట్నాన మీనా, చంద్రశేఖర్, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కీర్తి రత్న..ఉమెన్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికైన బోనం కనకదుర్గ



**అల్లవరం, (రాజధాని వార్తలు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడలో నిర్వహించిన జాతీయ పురస్కారం కార్యక్రమంలో ఓడలరేవు ఇంజనీరింగ్ కళాశాల చైల్డ్ పర్సన్ డాక్టర్ బోనం కనకదుర్గ ప్రతిష్టాత్మకమైన మహిళా కీర్తిరత్న ఉమెన్ ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకున్నారు. శ్రీశ్రీ కళా వేదిక, సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని బెంజి సర్కిల్‌లో గల సర్వోత్తమ గ్రంధాలయ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కనకదుర్గ జాతీయ పురస్కారం అందుకు న్నారు. సమాజంలో తమ కృషి, పట్టుదల, ప్రతిభతో ఆదర్శంగా నిలిచిన మహిళలకు, అలాగే సాంస్కృతిక, సాహిత్య, సామాజిక సేవా రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖ మహిళా వ్యక్తిత్వాలకు ఈ అవార్డు ప్రదానం చేయడం జరుగుతుంది. సాంకేతిక విద్యా రంగంలో ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల ప్రతిభ, నిబద్ధత, సేవలను గుర్తించి డా.బోనం కనకదుర్గను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ సభ్యురాలు జీ. ఈశ్వరీ భూషణం, కేంద్ర నాట్య గురువు డా.ఎస్పీ భారతి, కత్తిమండ ప్రతాప్ తదితర ప్రముఖులు అవార్డు ప్రధానోత్సవంలో పాల్గొని డా.బోనం కనకదుర్గను ఘనంగా సన్మానించి పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీవీసీ విద్యాసంస్థల అధినేత బోనం కనకయ్య అభినందిస్తూ ఈ గౌరవం సంస్థకు గర్వకారణమని, మహిళా సాధికారతకు ఇది ప్రేరణగా నిలుస్తుందని ప్రశంసించారు. కనకదుర్గ మాట్లాడుతూ ఈ గౌరవం ప్రతి మహిళ కృషికి దక్కిన గుర్తింపు అని సమాజాభివృద్ధికి మహిళా శక్తి వికాసానికి తన సేవలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సి పాల్ డా.డి.మహేశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆకుల ప్రవీణ్, ఎ.వో. ఎ.వై.ఆర్.వి. ప్రసాద్, హెచ్‌వోడీలు, సిబ్బంది, విద్యార్థులు తమ సంతోషాన్ని తెలియజేశారు.

# సంపాదకీయం

## న్యాయస్థానాలను ప్రశ్నించకూడదా?

'సుప్రీంకోర్టు సంస్థాగత ఆధిపత్యాన్ని దిగజార్చేందుకు, న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ఒక పద్ధతి ప్రకారం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రయత్నాలను అడ్డుకోకపోతే, ప్రజల దృష్టిలో న్యాయవ్యవస్థ పవిత్రత క్షీణిస్తుంది. యువత లేత మనసులపై ప్రభావం చూపుతుంది.. మాపై తుపాకి కాల్చారు.. న్యాయవ్యవస్థ నెత్తురోడుతోంది.' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌సీఈఆర్‌టీ ప్రచురించిన 8వ తరగతి పుస్తకంలో న్యాయవ్యవస్థలో అవినీతి గురించి వివరించినందుకు ఆయన ఏకంగా ఆ పుస్తకాన్నే నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. కనీసం డిజిటల్ రూపేణా కూడా ఈ పుస్తకం కనపడరాదని ఆయన ఆజ్ఞాపించారు. ఈ నిషేధాజ్ఞల తర్వాత కొన్ని లక్షల పుస్తకాలను ఎన్‌సీఈఆర్‌టీ ఉపసంహరించుకుంది. ఈ పాఠ్యపుస్తకం జిరాక్స్ కాపీలను అమ్ముతున్నందుకు ఒక పుస్తకాల షాపు యజమానిని పోలీసులు అరెస్టు చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. 'న్యాయవ్యవస్థను అప్రతిష్టపాలు చేసేందుకు ఈ భూమి మీద ఏ ఒక్కరినీ నేను అంగీకరించే ప్రసక్తి లేదు' అని సీజేఐ అన్నారు. ఆ పాఠ్యపుస్తకంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇజ్రాయెల్‌లో ఉన్నారు. న్యాయవ్యవస్థ మనసు గాయపరిచినందుకు మోదీ కూడా బాధపడ్డారు. అసలు ఇవన్నీ ఎవరు చూస్తున్నారు.. అని మోదీ అన్నట్లు అధికార వర్గాలే మీడియాకు వెల్లడించాయి. దేశానికి తిరిగి వచ్చిన తర్వాత కేబినెట్ సమావేశంలో కూడా మోదీ ఈ విషయం ప్రస్తావించారు. 'మన న్యాయవ్యవస్థలో అవినీతి ఉన్నదని మనమే 8వ తరగతి పిల్లలకు ఎలా చెబుతాం' అని మోదీ అన్నట్లు వార్తలు వచ్చాయి. విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా న్యాయవ్యవస్థలో అవినీతి గురించి వివాదాస్పద అధ్యాయాన్ని 8వ తరగతి పాఠ్యపుస్తకంలో చేర్చినందుకు విచారం వ్యక్తం చేశారు. 'న్యాయవ్యవస్థ అంటే మాకెంతో గౌరవం ఉన్నది. ఉద్దేశపూర్వకంగా న్యాయవ్యవస్థను అవమానించాలని మేము అనుకోలేదు' అని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ఎన్‌సీఈఆర్‌టీ చైర్మన్ ప్రొఫెసర్ దినేష్ ప్రసాద్ సక్లానీకి సుప్రీంకోర్టు నోటీసులు పంపింది. భారత ప్రధాన న్యాయమూర్తి ఆందోళన వ్యక్తం చేసినట్లు ఈ మొత్తం ఉదంతం వెనుక న్యాయవ్యవస్థను అప్రతిష్ఠపాలు చేసే కుట్ర ఉన్నదా? ఒక పద్ధతి ప్రకారం న్యాయవ్యవస్థ పట్ల ప్రజల గౌరవం తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయా? నిజానికి మోదీ ప్రభుత్వమే ఈ కుట్ర పన్నిందన్న అభిప్రాయం కలిగించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది. 'ఒక దశాబ్ద కాలంగా పాఠ్యపుస్తకాల్లో తమ సైద్ధాంతిక వైరస్‌ను వ్యాప్తి చేసేందుకు బీజేపీ సర్కార్ ప్రయత్నిస్తోంది. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి వివరించడం అనేది యాదృచ్ఛికంగా జరగలేదు. కాని ఒక పద్ధతి ప్రకారం విద్యార్థుల మనసులను చెడగొట్టేందుకు ప్రయత్నం జరిగింది' అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ అన్నారు. మోదీ స్వయంగా ఈ ప్రక్రియకు మార్గదర్శకత్వం వహించారని, ఆర్ఎస్ఎస్ దీని వెనుక ఉన్నదని చెప్పేందుకు ఆధారాలు ఉన్నాయని ఆయన పరోక్ష వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టులో ప్రతిపక్షాల కేసులను వాదించే న్యాయవాదులు కపిల్ సిబాల్, అభిషేక్ సింఘ్వీ ఈ విషయాన్ని జస్టిస్ సూర్యకాంత్ మరింత తీవ్రంగా పట్టించుకునేలా తమ వాదనలు వినిపించారు. ఏదో పెద్ద కుట్ర జరిగిందనే అభిప్రాయం కల్పించడంలో వారు కృతకృత్యులయ్యారు. 'ఈ దేశంలో అభివృద్ధి వేగంగా జరిగేందుకు న్యాయవ్యవస్థే ప్రధాన అడ్డంకి..' అని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యుడు సంజీవ్ సన్యాల్ గతంలో అన్నమాటలు కూడా ఇదే సమయంలో ప్రస్తావనకు వచ్చాయి. న్యాయ వ్యవస్థ ద్వారానే తమకు అంతిమంగా న్యాయం జరుగుతుందనే అభిప్రాయం ప్రజల్లో ఉన్నందువల్లే లక్షలాది సంఖ్యలో వారు కోర్టు తలుపుతడుతున్నారు. కోర్టులు తమకు న్యాయం చేస్తాయన్న అభిప్రాయం లేకపోతే, వారు కోర్టులకు వెళ్లకుండా ఆటవిక న్యాయానికి పాల్పడే అవకాశం ఉన్నది. 'ఈ దేశంలో ప్రజలకు న్యాయం లభించదు అన్న అభిప్రాయం విద్యార్థులకు కలిగించలేం..' అన్న జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయం సరైనది కాదని అనలేము. మురికివాడల్లో నివసించే పేదలను కూడా దురాక్రమణదారుల్లా ఒక తీర్పులో చెప్పారని ఆ పాఠ్యపుస్తకంలో ప్రస్తావించారు. అలా ప్రస్తావించడం ద్వారా మొత్తం న్యాయవ్యవస్థ పేదలకు వ్యతిరేకమని చిత్రించేందుకు ప్రయత్నించడం సరైనది కాదు. 'అన్యాయం ఎక్కడ జరిగినా అంతటా న్యాయానికి ముప్పు వాటిల్లినట్లే' అన్న మార్టిన్ లూథర్ కింగ్ వ్యాఖ్యలను ఉటంకించిన సీబీఐ ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ జితేందర్‌సింగ్ ఇటీవల ఢిల్లీ మద్యం కేసుపై ఇచ్చిన తీర్పులో అధికార పార్టీ ప్రత్యర్థులను కేసుల్లో ఇరికించేందుకు సీబీఐ ఎలా వాస్తవాలను తనకు అనుగుణంగా మార్చుకుంటుందో దాదాపు 600 పేజీల తీర్పులో వివరించారు. 'ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు తీసుకున్న విధాన నిర్ణయాలను కూడా నేరాలుగా భావిస్తే ఇక ఏ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోగలదు?' అని ఆయన ప్రశ్నించారు. కేసులో అప్రూవర్లు, నేరంలో పాలుపంచుకున్న సాక్షుల మాటలనే విశ్వసించి నెలల తరబడి నిందితులను జైళ్లో బంధించడంలోని అన్యాయాన్ని ఆయన ఎత్తిచూపారు. జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ రెండూ ప్రభుత్వ దయతో రాలేదని, అవి రాజ్యాంగం ద్వారా వచ్చాయని, రాజ్యాంగానికీ, చట్టాలకూ మధ్య సమతుల్యత పాటించకపోతే నేర న్యాయ విచారణ వ్యవస్థపైనే ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుందని ఆయన అన్నారు. ఢిల్లీ మద్యం కేసుల్లో అనేక సందర్భాల్లో స్టేకు నిరాకరించిన రాజ్యాంగ ధర్మాసనాలు కూడా ఈ స్థాయిల్లో క్రింది కోర్టు మాదిరి ఆలోచించలేకపోవడం గమనార్హం. ఈ తీర్పును పై కోర్టుల్లో ఎంత సవాలు చేసినా ఆ తీర్పు లేవనెత్తిన ప్రశ్నల ప్రాధాన్యత తగ్గే అవకాశాలు లేవు.

# బాల్యం కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు దాతలు సహకరించండి

### - దాతలకు బాల్యం చిన్నారులచే కృతజ్ఞతా కార్యక్రమాలు

### నిర్వహణ : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించబడుతున్న 30 బాల్యం కేంద్రాలలో 2025-26 విద్యా సంవత్సరం గాను అవసరమయ్యే మౌలిక సదుపాయాల అందించిన దాతలకు జీవీఎంసీ బాల్యం విద్యా కేంద్రాల చిన్నారులు ద్వారా దాతలకు కృతజ్ఞతా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల్యం విద్యా కేంద్రాలకు ప్రధాన దాతృ సంస్థ M/s స్టీల్ సిటీ సెక్యూరిటీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కె.సత్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ కుమార్ ఆర్య లకు, జీవీఎంసీ బాల్యం మాజీ ప్రాజెక్టు ఆఫీసర్ కాపుగంటి విజయకుమార్‌కు, జీవీఎంసీ కమిషనర్ కమిషనర్ కేతన్ గార్గ్‌లకు చిన్నారులు కృతజ్ఞతలుగా గులాబీ మొక్కలు, థ్యాంక్ యూ సార్ స్మారక చిహ్నాలను అందించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ థ్యాంక్స్ గివింగ్ లెటర్ ద్వారా సి ఎస్ ఆర్ పరిధిలో బాల్యం విద్యా కేంద్రాలకు వివిధ సంస్థలు అందిస్తున్న మద్దతు పేద, నిరుపేద చిన్నారుల భవిష్యత్తు నిర్మాణానికి దోహదపడుతుందని తెలిపారు. స్టీల్ సిటీ సెక్యూరిటీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కె.సత్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ కుమార్ ఆర్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు కమిషనర్ తెలియజేశారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న దాతృ సంస్థల సహకారంతో బాల్యం కేంద్రాలు కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని సమాజంలో అన్ని వర్గాలు ఇలాంటి సేవా కార్యక్రమాలతో ముందుకు వచ్చి బాల్యం కేంద్రాలలో ఉన్న చిన్నారులకు చేయూతను అందించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. బాల్యం విద్యా కేంద్రాల అభివృద్ధికి దాతల నుండి సి ఎస్ ఆర్ నిధులను సమకూర్చి విద్యా కేంద్రాల్లో అవసరమగు మౌలిక వసతులు, విద్యార్థినీ విద్యార్థులకు కావలసిన సామాగ్రిని సమకూర్చేలా విద్యా కేంద్రాలను నిర్వహణ చేపట్టాలని బాల్యం ప్రాజెక్టు అధికారి హెచ్ శంకర్రావుకు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలు బాల్యం విద్యా కేంద్రాల నుంచి విద్యార్థులు వారి తల్లిదండ్రులు, బాల్యం ప్రాజెక్టు అధికారి హెచ్.శంకర్రావు, బాల్యం ప్రాజెక్టు కో ఆర్డినేటర్ మోహన్ కుమార్ ఆవుపాటి, బాల్యం కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన మత్స్యకార కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేసిన దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్

### - మత్స్యకార కుటుంబ సభ్యులకు పరిహారం చెక్కులు అందజేత

### - కూటమి ప్రభుత్వంతోనే మత్స్యకారుల అభివృద్ధి సాధ్యం


### - ఫిషింగ్ హార్బర్‌లో పలు సమస్యలపై అసెంబ్లీలో చర్చించిన ఎమ్మెల్యే




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సముద్రంలో మత్స్య వేటకు వెళ్లి మరణించిన కుటుంబాలకు 5 లక్షల చొప్పున ప్రభు త్వం ఎక్స్‌గ్రేషియో చెక్కును దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ శివాజీ పాలెం క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. నియోజకవర్గ పరిధిలో చెంగలరావు పేటకు చెందిన సురాడ తమ్మయ్య, కోడి పంద్యాల వీధికి చెందిన బెవర పోలరాజు, మారుపల్లి అప్పన్నకి ఒక్కరికి 5 లక్షలు చొప్పున అందజేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి నిరంతరం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. అభివృద్ధి ఒకవైపు సంక్షేమం ఒకవైపు తమకున్న అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫిషరీస్ లక్ష్మణరావు, బోటు అసోసియేషన్ పెద్దలు లక్ష్మణరావు, కూటమి 37 వార్డు అధ్యక్షులు రవి, వార్డు కూటమి ఇంచార్జి భాను, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ 10 వార్డుల్లో రూ. 200 కోట్లతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని జీవీఎంసీ 10 వార్డుల్లో గత ఎనిమిది నెలల కాలంలోనే 200 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టామని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పేర్కొన్నారు. పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ 77వ వార్డులో స్థానిక కార్పొరేటర్ బుట్ట సూర్యకుమారి ఆధ్వర్యంలో పెదగంట్యాడ మండలం జీవీఎంసీ 77వ వార్డులో పిట్టవానిపాలెం, ఇస్లాంపేట, మస్కాంతొడ్డి, మర దాసరి పేట, గొలుసువానిపాలెం, లక్ష్మీ నగర్, పిలకవానిపాలెం, నక్కవానిపాలెం తదితర ప్రాంతాలలో జీవీఎంసీ నిధులతో సుమారు 7.5 కోట్లతో చేపట్టిన సిసి రోడ్లు, కాలువలు నిర్మాణానికి మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మంగళవారం ఉదయం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారుద్యంలోని కూటమి ప్రభుత్వానికి, గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వానికి అభివృద్ధిలో తేడాను గుర్తించాలని ఎమ్మెల్యే రమేష్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అటు సంక్షేమం ఇటు అభివృద్ధిని సమపాలల్లో అమలు చేస్తూ ప్రజారంజక పాలన సాగిస్తున్నామని స్పష్టం చేశారు. పెందుర్తి నియోజకవర్గానికి చెందిన పీలా శ్రీనివాసరావు మేయర్ కావడం పెందుర్తి నియోజకవర్గ ప్రజల అదృష్టమని, ఇతరులు అసూయపడేలా పెందుర్తి నియోజకవర్గానికి నిధులు కేటాయిస్తున్నారని కొనియాడారు. నగరంలో రోడ్లు ఉన్నందున, విలీన గ్రామాల్లో రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు.

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి మళ్లీ మీ ముందుకు వస్తామని ఎమ్మెల్యే రమేష్ బాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అగనంపూడి జోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ, స్థానిక జనసేన పార్టీ వార్డు అధ్యక్షులు కాకి బాబు, తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు మంత్రి రవి, ఉపాధ్యక్షులు నక్క శ్రీనివాస్ రావు, బిజెపి పార్టీ మహిళా అధ్యక్షురాలు సరస్వతి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల అచల నాయుడు, చౌడిపల్లి పరదేశి, కొండబాబు, పిట్ట కనక రెడ్డి, శంకర్రావు, చిట్టి బాబు, పైడి రెడ్డి, నొక రెడ్డి, రమణ మొదలగు పెదగంట్యాడ మండలం జీవీఎంసీ 77వ వార్డు ఉమ్మడి ఎన్‌డిఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో ప్రత్యేక పారిశుధ్య చర్యలు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పెద్దాపురం పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టింది. ప్రధాన రహదారులపై పేరుకుపోయిన చెత్త, మట్టి దిబ్బలను తొలిగించే పనులను కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు వ్యర్థ పదార్థాలను మున్సిపల్ శానిటరీ విభాగ సిబ్బందికి మాత్రమే అందజేయాలని విజ్ఞప్తి చేశారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ మాజీ స్పీకర్ బాలయోగికి ఘన నివాళి




**అమలాపురం, (రాజధాని వార్తలు):** కోనసీమ ముద్దుబిడ్డ లోక్ సభ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి 24వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం సర్పంచ్ రొక్కాల విజయ లక్ష్మి ఆధ్వర్యంలో బాలయోగి 24వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కోనసీమ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు బాలయోగి అని సర్పంచ్ విజయలక్ష్మి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు అరవ చంటి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అడపా శ్రీను, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు రోళ్ళ శ్రీను, మండల తెలుగు యువత అధ్యక్షులు ముత్యాల బాబి, పాలకవర్గ సభ్యులు చింతా శ్రీను, ఓలేటి పరమేశ్వరరావు, రొక్కాల నాగేశ్వరరావు, అయినమిల్లి సూర్యనారాయణ, దొమ్మేటి రాధాకృష్ణ, దొమ్మేటి రాజు, జల్లి రాధాకృష్ణ, అయిల నాగేశ్వరరావు కూటమి నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# దైవ దర్శనాలకు గ్రహణం...!

### - మూతపడిన ఆలయాలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పంచారామ క్షేత్రాలలో ప్రసిద్ధ చెందిన సామర్లకోట శ్రీ కుమారా రామ భీమేశ్వరస్వామి ఆలయం, పెద్దాపురం నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రముఖ దేవాలయాలైన తొలి తిరుపతి శ్రీ శృంగార వల్లభస్వామి ఆలయం, కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలను మం గళవారం సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా మూసివేశారు. భీమేశ్వరాలయంలో ఈవో బల్ల నీలకంఠం, చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో ఉపాలయాల్లో మహాగణపతికి, కుమార స్వామికి, బాలత్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామికి ఆలయ అర్చకులు రాంబాబు, శర్మ వెంకన్న శర్మ, సత్యనారాయణమూర్తి, వినయ్ శర్మ, సోమేశ్వర శర్మ, రాజగోపాల శర్మలు విశేష పూజలు చేపట్టారు. మంగళవారం పౌర్ణమి కూడా రావడంతో బాల త్రిపుర సుందరి దేవికి, పెద్దాపురం శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు, పౌర్ణమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చంద్రగ్రహణాన్ని పురస్కరించుకొని ఉదయం 10 గంటలకు ఆలయాలను ఆలయ అధికారులు మూసి వేశారు. గ్రహణం అనంతరం మహా సంప్రోక్షణ నిర్వహించి, స్వామివారికి అమ్మ వారికి, మహాగణపతి, కుమార సుబ్రమణ్య స్వామిలకు, క్షేత్ర పాలకులు కాలభైరవ స్వామికి మహా నివేదన, మహా హారతి సమర్పిస్తామని అర్చక స్వాములు తెలిపారు. బుధవారం ఉదయం నుండి యధావిధిగా స్వామివారి దర్శనాలను భక్తులకు కల్పిస్తామని ఆలయాల అధికారులు తెలిపారు. ఆలయాన్ని చంద్రగ్రహణం సందర్భంగా మూసివేయడంతో వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులకు స్వామి దర్శనాలు లభించలేదు.

# టాలీవుడ్ బ్యాచిలర్స్.. ఇన్స్పిరేషన్‌గా తీసుకుంటారా?



టాలీవుడ్‌లో పెళ్లి సందడి మొదలైంది. ఒకరి తర్వాత ఒకరు యంగ్ హీరోలు వివాహ బంధంలోకి అడుగు పెడుతుండటంతో ఇండస్ట్రీలోనూ, అభిమానుల్లోనూ పండుగ వాతావరణం నెలకొంది. ఇటీవల సెలబ్రిటీల పెళ్లిళ్లు వరుసగా జరుగుతుండటంతో సోషల్ మీడియాలో వెడ్డింగ్ వైబ్స్ క్లియర్‌గా కనిపిస్తున్నాయి. అదే సమయంలో హీరోల పెళ్లిళ్లకు సంబంధించిన ఈవెంట్స్ కోసం అంతా మాట్లాడుకుంటున్నారు. యంగ్ హీరో అల్లు శిరీష్ త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్నారు. ఇప్పటికే ఆయన కుటుంబంలో పెళ్లి వేడుకల హడావిడి మొదలైంది. ప్రీ వెడ్డింగ్ ఈవెంట్స్ ఘనంగా నిర్వహించారు.

సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో సంప్రదాయంగా జరిగిన వేడుకలు ఎంతో ఆకట్టుకున్నాయి. డెకరేషన్ నుంచి ఆతిథ్యం వరకు ప్రతి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఫోటోలు, వీడియోలు బయటకు రాగానే అభిమానులు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. మరోవైపు, స్టార్ జంటగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహ వేడుకలు ఇటీవల జరగ్గా.. సినీ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. రాజస్థాన్‌లో జరిగిన వారి సంగీత్, పెళ్లి వేడుకలు రాయల్ టచ్‌తో సాగాయి. రాజసంగా చేసిన అలంకరణ, ట్రెడిషనల్ డ్రెస్సింగ్, ఫ్యామిలీ ఎమోషన్స్ అన్నీ కలిపి ఆ వేడుకలను మరింత ప్రత్యేకంగా నిలిపాయి. అనంతరం సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. త్వరలో గ్రాండ్ రిసెప్షన్ కూడా ప్లాన్ చేస్తున్నారు. ఆ ఈవెంట్స్ కు సంబంధించిన పిక్స్, వీడియోలు కూడా నెట్టింట తెగ ట్రెండ్ అయ్యాయి. ఇలా వరుసగా హీరోల పెళ్లిళ్లు జరగడం టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్‌గా మారుతోంది. ఒక్కో హీరో తన పెళ్లిని ప్రత్యేకంగా, కుటుంబ సంప్రదాయాలకు అనుగుణంగా ప్లాన్ చేసుకుంటుండడం విశేషం. అభిమానులు కూడా తమ ఫేవరెట్ హీరోల పెళ్లిళ్లను కుటుంబ వేడుకలా భావిస్తూ ఆసక్తిగా ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం అల్లు శిరీష్ పెళ్లి ఎక్కడ? ఎలా? ఎలాంటి థీమ్‌తో అనే విషయాలు ఇండస్ట్రీలో చర్చకు వస్తున్నాయి. ఇప్పటికే జరిగిన ప్రీ వెడ్డింగ్ ఈవెంట్స్ చూసిన తర్వాత మెయిన్ వెడ్డింగ్ ఇంకా గ్రాండ్‌గా ఉండబోతుందనే అంచనాలు పెరిగాయి. సింపుల్‌గా అయినా.. క్లాసీగా చేసే స్టైల్‌లో శిరీష్ ప్లాన్ చేస్తున్నారట. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరయ్యేలా ప్రైవేట్ వేడుకగా నిర్వహించే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉండగా.. ఇంకా పెళ్లి కాని టాలీవుడ్ బ్యాచిలర్ హీరోలు ఎవరెవరు? వారు ఎప్పుడు పెళ్లి చేసుకుంటారు? ఎలా ప్లాన్ చేస్తారు? అన్నది అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా జరిగిన శిరీష్, విజయ్ వేడుకలను చూసి మిగతా హీరోలు కూడా ఇన్స్పిరేషన్ తీసుకుంటారా అన్నది చూడాలి. మొత్తానికి టాలీవుడ్‌లో ఇప్పుడు సినిమా హడావుడితో పాటు పెళ్లి సందడి కూడా ఈక్వల్‌గా కొనసాగుతోంది. హీరోల జీవితాల్లో కొత్త చాప్టర్ ప్రారంభమవుతుండటంతో ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి.

# కనకవతి కూడా హద్దులు చెరిపేసిందా?



కన్నడ చిత్రం టాక్సిక్ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ అయినా అందులో బోల్డ్ కంటెంట్ కూడా అంతే హైలైట్ అవుతుందని చిన్న టీజర్‌తోనూ ప్రూవ్ అయింది. ఆగి ఉన్న కారులో అశ్లీల సన్నివేశంతో ఓ యాక్షన్ సన్నివేశాన్ని లేడీ డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ ఎంతో క్రియేటివ్‌గా డిజైన్ చేసింది. ఓ లేడీ అయి ఉండి అంతటి సాహసం చేయడం చిన్న విషయం కాదు. ఆ పరంగా చూస్తే గీతూ మోహన్ దాస్‌పై కొంత వ్యతిరేకత కూడా వ్యక్తమైంది. అయినా వాటిని గీతూ లైట్ తీసుకుంది. సినిమాలో తాను చెప్పాలనుకున్న పాయింట్‌ని నిర్మొహ మాటంగా, నిరభ్యంతరంగా చెప్పేస్తుందని క్లారిటీ వచ్చేసింది. ఎన్ని విమర్శలొచ్చినా ఎవ్వరేమనుకున్నా పట్టించుకునే టైప్ కాదు. నా దారి నాదే అంటూ ముందుకెళ్లిపోతుంది. ఇక సినిమాలో అందమైన భామలకు కొదవలేదు. కియారా అద్వాణీ, నయనతార, హుమా ఖురేషీ, తారా సుతారియా, రుక్మిణీ వసంత్ ఇలా అందమైన భామలంతా నటిస్తున్నారు. తెరంతా రంగుల మయం కావడం ఖాయం. టాక్సిక్‌లో ఎవరు ఎలాంటి పాత్ర పోషిస్తున్నారు అన్నది నేరుగా సినిమా చూసి తెలుసుకోవడం తప్ప గీతూ ఎక్కడా హింట్ ఇవ్వలేదు. హీరోయిన్ రోల్ మాత్రం కియారా పోస్తుందని క్లారిటీ ఉంది. మిగతా పాత్రలకు సంబంధించి ఎలాంటి సమాచారం లేదు. అయితే లీకైన సమాచారం ఏంటంటే సినిమాలో రుక్మిణి వసంత్ బోల్డ్ పాత్రలో కనిపించబోతుందట. ఓ డాన్‌కి ప్రియురాలి పాత్రలో కనిపించనుందట. దీనిలో భాగంగా అమ్మడు బెడ్ రూమ్ సీన్స్‌లో కూడా కనిపించనుందని కోలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. ఇప్పటి వరకూ మీరు చూసిన కనకవతి వేరు ఇకపై చూడబోయే కనకవతి వేరు అంటూ మీడియా కథనాలు అంతకంతకు వేడెక్కిస్తున్నాయి. అయితే ఇంత వరకూ రుక్మిణీ వసంత్ పై డీసెంట్ ఇమేజ్ మాత్రమే ఉంది. పోషించిన పాత్రలు కూడా అంతే డీసెంట్‌గా ఉంటాయి. ఎక్కడా అసభ్యతకు, అశ్లీలతకు తావు లేకుండానే నటించింది. క్లాసిక్ రోల్స్‌లోనే ఎక్కువగా కనిపించింది. కానీ టాక్సిక్ అలాంటి కంటెంట్ కాదు. బోల్డ్‌గా ఉంటుంది. డ్రగ్స్ మాఫియా చుట్టూ తిరిగే ఇంటర్నేషన్ కాన్సెప్ట్‌ను తీసుకున్నారు. ఇలాంటి కథా నేపథ్యమంటే గాళ్స్ పాత్రలు కూడా అంతే బోల్డ్‌గా ఉంటాయి.

గన్స్, మత్తు పదార్థాలు, క్రైమ్ చుట్టూ కథ నడుస్తుంది. ఇలాంటి కథల్లో ఉమెన్ పాత్రలు అంతే హాట్గా హైలైట్ అవుతుంటాయి. అయితే రుక్మిణీ వసంత్ సినిమాల్లో పద్ధతిగా కనిపించినా సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో మాత్రం అప్పుడప్పుడు మోడ్రన్ ఫోటోషూట్స్‌తో ఆమెలోని గ్లామరస్ యాంగిల్‌ను హైలైట్ చేసింది. వెస్ట్రన్ వేర్ –స్టైలిష్ అవుట్‌ఫిట్స్‌లో ఎంతో ఎలిగెంట్‌గా కనిపిస్తుంది.

# రూ.2000 కోట్లు కష్టం కాకపోవచ్చు..!



ఈమధ్య కాలంలో బాలీవుడ్ సినిమాలు, సౌత్ సినిమాలు వెయ్యి కోట్ల మార్క్‌ను సునాయాసంగా చేరుకుంటున్నాయి. స్టార్ హీరోల క్రేజ్, వివాదాస్పద సబ్జెక్ట్ లు బాక్సాఫీస్ వద్ద వందల కోట్ల వసూళ్లు కురిపిస్తున్నాయి. ప్రేక్షకులకు కనెక్ట్ అయితే వెయ్యి కోట్ల వసూళ్లు నమోదు కావడం పెద్ద కష్టం ఏమీ కాదు అని పలు సినిమాలు నిరూపితం చేశాయి. గత ఏడాది చివర్లో వచ్చిన ధురంధర్ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లు వసూళ్లు చేస్తే చాలా పెద్ద విషయం అనుకున్నారు. కానీ సినిమాలోని మ్యాటర్ కారణంగా, సినిమాకు వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ కారణంగా, సినిమా చుట్టూ నెలకొన్న వివాదాల కారణంగా విడుదలైన తర్వాత భారీగా పబ్లిసిటీ దక్కింది. మొదటి వారంతో పోల్చితే రెండో వారం అత్యధిక వసూళ్లు నమోదు కావడం జరిగింది. ధురంధర్ సినిమా ఫైనల్‌గా వరల్డ్ బాక్సాఫీస్ వద్ద రూ.1350 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించారు. ధురంధర్ సినిమా దాదాపు నాలుగు వారాల పాటు బాక్సాఫీస్ వద్ద సందడి చేసింది. పైగా ఓటీటీలో స్ట్రీమింగ్ కాస్త ఆలస్యం అయిన కారణంగా వసూళ్లు మరింత ఎక్కువగా నమోదు అయ్యాయి అనే టాక్ ఉంది. ఓటీటీలో స్ట్రీమింగ్ అయిన తర్వాత కూడా అత్యధికులు స్ట్రీమింగ్ చేశారని రికార్డ్లు చెబుతున్నాయి. అందుకే ఇప్పుడు ధురంధర్ 2 సినిమాపై విపరీతమైన అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా సినిమా ఉంటుంది అనే నమ్మకంను చిత్ర యూనిట్ సభ్యులు కల్పిస్తూ పబ్లిసిటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మార్చి 19న ధురంధర్ 2 సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ అంచనాలు పెంచేసింది. ఇండియాలో ఇంకా అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం కాలేదు. కానీ యూఎస్‌లో ఇప్పటికే సినిమా అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం అయినట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. రణ్వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు ఆదిత్య ధర్ దర్శకత్వం వహించారు. మొదటి పార్ట్‌లో రణ్వీర్‌సింగ్ పాత్రను దర్శకుడు చూపించిన తీరు అద్భుతంగా ఉంది. పాకిస్తాన్‌లో స్పై జీవితం ఎలా సాగుతుంది అనే విషయాన్ని కళ్లకు కట్టినట్లుగా దర్శకుడు చూపించి సక్సెస్ అయ్యాడు. సెకండ్ పార్ట్‌లో అంతకు మించిన మ్యాటర్ ఉంటుందని చెప్పకనే చెబుతున్నట్లుగా ట్రైలర్ ఉంది. అందుకే యూఎస్‌లో ప్రీ సేల్ అదిరిపోతుందని బాక్సాఫీస్ వర్గాల వారు అంటున్నారు. సినిమా విడుదలకు ఇంకా రెండు వారాల సమయం ఉండగానే దాదాపు 1.3 మిలియన్ డాలర్లను ధురంధర్ 2 రాబట్టింది. దాదాపుగా 600 షోలు షెడ్యూల్ అయ్యాయి. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం దాదాపు 8 వేల టికెట్లు బుక్ అయ్యాయి. టాక్సిక్ సినిమా అదే రోజున విడుదల కాబోతున్నప్పటికీ ధురంధర్ 2 వైపు ప్రేక్షకులు మొగ్గు చూపుతున్నారు. బాక్సాఫీస్ వద్ద టాక్సిక్ సినిమాతో ధురంధర్ 2 గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వస్తుందని, తద్వారా వసూళ్లపై ప్రభావం పడే అవకాశం ఉందనే ప్రచారం జరిగింది. కానీ తాజాగా యశ్ నటించిన టాక్సిక్ సినిమా విడుదల వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది.

# మళ్లీ మెగా మాస్‌తోనా? సరికొత్తగానా?!



మెగాస్టార్ చిరంజీవిని ఓ మాస్ అభిమాని డైరెక్ట్ చేస్తే ఎలా ఉంటుంది? అన్నది వాల్తేరు వీరయ్యలో చూసాం. చిరంజీవి హీరోగా బాబి కొల్లి దర్శకత్వంలో తెరకెక్కిన మాస్ ఎంటర్టైనర్ వాల్తేరు వీరయ్య ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. మెగాస్టార్‌పై బాబి అభిమానమంతా ఆ సినిమాలో చూపించాడు. నిజానికి వెండి తెరపై అలాంటి చిరంజీవిని చూసి చాలా కాలమవుతుంది. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత మెగాస్టార్ లో అసలైన మాస్ ని బాబి చూపించాడు. 1993లో చిరంజీవి నటించిన ముఠామేస్త్రి సమీపంగానే వాల్తేరు వీరయ్యలో క్యారక్టరైజేషన్ ఉంటుంది. 'ముఠామేస్త్రి' తర్వాత ఆ రేంజ్ ఊర మాస్ ను మెగాస్టార్ మరే సినిమాలో ప్రయత్నించలేదు. ఆ పాయింట్‌ను బేస్ చేసుకునే బాబి తెలివిగా వాల్తేరు వీరయ్యలో హైలైట్ చేసి సక్సెస్ అయ్యాడు. 1993–2023 మధ్యలో కూడా చిరంజీవి కొన్ని మాస్ పాత్రల్లో కనిపించారు. కానీ వీరయ్య పాత్రకు వచ్చిన రెస్పాన్స్ రాలేదు. తాజాగా ఇదే కాంబినేషన్‌లో చిరంజీవి 158వ చిత్రం లాక్ అయిన సంగతి తెలిసిందే. వాల్తేరు వీరయ్య విజయం సహా బాబి గత విజయాలు చూసే చిరంజీవి మరో అవకాశం కల్పించారు. బాబి కెరీర్లో ఒక్క ఫెయిల్యూర్ తప్ప మిగతా సినిమాలన్నీ బాగానే ఆడాయి. మాస్ కంటెంట్ ని పర్ఫెక్ట్ గా డీల్ చేయగల దర్శకుడు బాబి. ఆ విషయంలో హీరోల్ని పైకి లేపగలడు? బ్యాలెన్స్ గాను చూపించగలడు. ఆ నమ్మకంతోనే చిరంజీవి మరో ఆలోచన లేకుండా ఛాన్స్ ఇచ్చారు. ఇటీవలే మన శంకర వరప్రసాద్ గారుతో చిరంజీవి ఖాతాలో మరో విజయం నమోదైంది. ఇందులో క్లాస్ ప్లస్ మాస్ చిరంజీవిని హైలైట్ చేసారు. ఈ సినిమా క్లాస్‌కంటే మాస్‌కే బాగా కనెక్ట్ అయింది.

ఈ నేపథ్యంలో మెగాస్టార్ 158వ సినిమా కంటెంట్ ఎలా ఉంటుంది? అన్న దానిపై అభిమానుల్లో ఆసక్తి మొదలైంది. బాబి గత సినిమాలను దృష్టిలో పెట్టుకుని రకరక గెస్సింగ్స్ తెరపైకి వస్తున్నాయి. మాస్ కంటెంట్‌ని పర్ఫెక్ట్‌గా డీల్ చేయగల దర్శకుడు బాబి. ఆ విషయంలో హీరోల్ని పైకి లేపగలడు? బ్యాలెన్స్ గాను చూపించగలడు. ఆ నమ్మకంతోనే చిరంజీవి మరో ఆలోచన లేకుండా ఛాన్స్ ఇచ్చారు. ఇటీవలే మన శంకర వరప్రసాద్ గారుతో చిరంజీవి ఖాతాలో మరో విజయం నమోదైంది. ఇందులో క్లాస్ ప్లస్ మాస్ చిరంజీవిని హైలైట్ చేసారు. ఈ సినిమా క్లాస్ కంటే మాస్ కే బాగా కనెక్ట్ అయింది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ 158వ సినిమా కంటెంట్ ఉలా ఉంటుంది? అన్న దానిపై అభిమానుల్లో ఆసక్తి మొదలైంది. బాబి గత సినిమాలను దృష్టిలో పెట్టుకుని రకరకాల గెస్సింగ్స్ తెరపైకి వస్తున్నాయి. మళ్లీ ఊర మాస్ ఎంటెంట్‌తోనే వస్తున్నారా? అన్నది కొందరి అంచనా అయితే క్లాస్ ప్లస్ మాస్‌ని జోడించి చూపించబోతున్నాడు? అన్నది ఇంకొంత మంది వాదన.

# నది నుండి నీరు తెచ్చుకునేందుకు మార్గం



మక్కువ, (రాజధాని వార్తలు): మక్కువ గ్రామంలో గల కరణాల వీధి నుండి డబ్బారివలస గ్రామానికి వెళ్లే సువర్ణముఖి నది చెంత రహదారి కోతకు గురికావడంతో సువర్ణముఖి నది నుండి త్రాగునీటిని తెచ్చుకునేందుకు మహిళలు అష్ట కష్టాలు పడేవారు. దీంతోపాటు వివిధ వాహనాలలో సువర్ణముఖి నదిలో ఇసుక అక్రమంగా తరలిస్తుండటంతో రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. సంబంధిత వీధివాసులు మండల వైసీపీ అధ్యక్షులు మావుడి రంగు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లడంతో మంగళ వారం కరణాల వీధి జన్నీ వీధి మహిళలు నీరు తెచ్చుకునేందుకు వీలుగా సువర్ణముఖి నది వద్ద సిమెంట్ రహదారి ఇరువైపులా రక్షణ గోడతో పాటుగా మెట్ల నిర్మాణం చేపట్టారు. మహిళలు త్రాగునీరు తెచ్చుకునేందుకు వీలుగా నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టారు. ఎన్నో దశాబ్దాలుగా రహదారి అస్తవ్యస్తంగా ఉండటంతో పాటు, సువర్ణముఖి నది నుండి త్రాగునీరు తెచ్చుకోవడానికి వీలు కాకపోవడంతో చాలా అవస్థలు పడ్డామని, పూర్తి స్థాయి రహదారి సౌకర్యం కల్పించడంతో సువర్ణముఖి నదిలో నుండి డబ్బురు వలస గ్రామానికి వెళ్లేందుకు కష్టాలు తీరుతున్నాయని గ్రామస్తులు, జన్నీ వీధి కరణాల వీధి మరియు డబ్బురి వలస ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# వంతెనకు ముప్పు తెస్తున్న ఇసుక తవ్వకాలు



మక్కువ, (రాజధాని వార్తలు): మక్కువ సువర్ణముఖి నదిపై గల వంతెన శిథిలావస్థకు చేరిన సంగతి విధితమే వంతెనకు 200 మీటర్ల దూరంలో మాత్రమే ఇసుక పట్టాలని నిబంధన ఉన్నప్పటికీ ఇసుక అక్రమార్కులు ఇసుకను వంతెన పిల్లర్ల వద్దనే తవ్వేసి తరలించుకుపోతున్న పట్టించుకోని అధికారులు. ఇదే పరిస్థితి కొనసాగితే బ్రిడ్జి పూర్తిస్థాయిలో బలహీనపడి కుంగిపోయే ప్రమాదం లేకపోలేదు అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలా జరిగితే దాదాపు 50 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతాయి.

ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి వంతెనను కాపాడాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# అక్రమ అరెస్టులకు నిరసనగా ర్యాలీ

## - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి





గజపతినగరం, (రాజధాని వార్తలు): పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకి జీతాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, మినీ వర్కర్లందర్నీ మెయిన్ వర్కర్లగా చేయాలని డిమాండ్‌తో అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల రెండో తేదీన విజయవాడలో మహాధర్నా చేయడం జరిగిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి విలేకరులతో అన్నారు. అదేవిధంగా మంగళవారం నాడు కూడా మహాధర్నా కొనసాగింపు జరపాలని అంగన్వాడీ యూనియన్లు నిర్ణయించాయని, కానీ రాత్రి శిబిరంలో ఉన్న అంగన్వాడీ నాయకుల్ని కార్యకర్తలను తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేశారని ఆమె అన్నారు. ఈ అక్రమ అరెస్టులకు నిరసనగా అంగన్వాడి సెంటర్లు బంద్ చేసి మంగళవారం గజపతినగరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి మెయిన్ రోడ్డు మీదగా గజపతినగరం సచివాలయం దగ్గర ఉన్న మహాత్మ గాంధీ విగ్రహం వరకు అంగన్వాడీలు ర్యాలీగా వెళ్లి నిరసన తెలియజేశారని లక్ష్మి అన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023వ సంవత్సరంలో 42 రోజులు పాటు అంగనవాడీలు సమ్మె చేసిన సందర్భంగా కూటమి నాయకులందరూ టెంట్లు వద్దకు వచ్చి మా ప్రభుత్వం వస్తే మీకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీల జీతాలు పెంచలేదని ఆమె అన్నారు. 2019లో వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు 1000 రూపాయలు జీతం పెంచారని, ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా జీవనం సాగించడం కష్టతరంగా ఉందని ఆమె అన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, అర్థం చేసుకోవాలని కూటమి నాయకులు చెప్పడం సబబు కాదని, ఆర్థిక పరిస్థితి బాగా లేకపోతే ఎకరాకి 99 పైసలకే భూములు ఎలా ఇచ్చారని ఆమె ప్రశ్నించారు. ఎమ్మెల్యే లందరికీ లక్ష రూపాయలు చొప్పున కూపన్లు ఎలా ఇచ్చారని ఆమె అన్నారు. అంగన్వాడీలకు జీతాలు పెంచమంటే మాత్రం ఆర్థిక పరిస్థితి బాగాలేదని చెప్పడం సరికాదని లక్ష్మి విమర్శించారు. అంగన్వాడీలకు మరియు వాళ్ళ కుటుంబ సభ్యులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మినీ వర్కర్ల అందరిని మెయిన్ వర్కర్లుగా చేస్తామని హామీ ఇచ్చారని, కానీ పదవ తరగతిలో ఉత్తీర్ణులైన వారు కూడా మెయిన్ వర్కర్లు కాకుండా ఉండిపోయారని లక్ష్మి అన్నారు. కావున తెలంగాణ వలే మినీ వర్కర్లందర్నీ మెయిన్ వర్కర్లుగా చేయాలని, మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలని, వేసవి తీవ్రతను బట్టి ఒంటి పూట బడులు పెట్టాలని, హెల్పర్ల ప్రమోషన్ విషయంలో రాజకీయ జోక్యం ఆపాలని ఆమె డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీతాలు పెంచాలని, లేనియెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం సుభాషిని, పి జ్యోతి సెక్టార్ లీడర్లు ఎస్వీ పద్మ కళ, రాములమ్మ, బి సుజాత, రవణమ్మ, నారాయణమ్మ, సూర్యకుమారి, లక్ష్మి, హైమా, బొండపల్లి సెక్టార్ లీడరు శాంతి కుమారి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రవికుమార్‌కు ఎంపీ "కలిశెట్టి" ప్రశంస





గజపతినగరం, (రాజధాని వార్తలు): విజయనగరం జేఎన్టీయూలో సోమవారం జరిగిన వికసిత్ భారత్ – యూత్ పార్లమెంట్ పోటీలకు న్యాయమూర్తిగా వ్యవహరించిన మండలంలోని మరుపల్లి ఆదర్శ పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు జామి రవికుమార్‌ను విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు ప్రశంసించారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ఇంజనీరింగ్ కాలేజీలు, గిరిజన యూనివర్సిటీ నుంచి ఈ పోటీలకు హాజరైన విద్యార్థుల ప్రతిభ ఆధారంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడంలో జూరి సభ్యుల్లో ఒకరైన రవికుమార్ పోషించిన పాత్రను ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రశంసిస్తూ అభినందించినట్లు రవికుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా తనను ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, జేఎన్టీయూ ఆచార్యులు సత్కరించినట్లు రవికుమార్ పేర్కొన్నారు.

# 15వ ఆర్థిక సంఘం నిధులు తక్షణమే ఖర్చు చేయండి

## - జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)



గజపతినగరం, (రాజధాని వార్తలు): 15వ ఆర్థిక సంఘం నిధులు మరుగున పడి వేయకుండా తక్షణమే ఖర్చు చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ సర్వసభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎం.పీ.పీ బెల్లాన జ్ఞాన దీపిక అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు 65 లక్షలు ఖర్చు చేయకుండా ఉంచడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మార్చి నెలాఖరు నాటికి ఆ నిధులు ఖర్చు చేయకుండా ఉంచడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటిని ప్రశ్నించారు. వెంటనే ఆ నిధులు గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఖర్చు చేయాలని సూచించారు. ఇందులో ఎటువంటి రాజకీయాలకు తావివ్వకూడదని అన్నారు. ప్రభుత్వాలు అధికారంలోనికి వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి, అధికారులు మాత్రమే శాశ్వతంగా ఉంటారని ఈ విషయాన్ని గుర్తించి అధికారులు పనిచేయాలన్నారు. అలాగే ఆయన హౌసింగ్ వ్యవసాయ శాఖ, ఉపాధి హామీ, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ శాఖల పనితీరును సమీక్షిస్తూ వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎరువులు సకాలంలో అందించాలని సూచించారు. మొక్కజొన్నకు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కనీస మద్దతు ధర 2,400 రూపాయలు అందేలా చూడాలన్నారు. ఇందుకుగాను కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు ఎం.పీ.పీ బెల్లాన జ్ఞాన దీపిక, ఎంపీడీవో బి.కళ్యాణి, డిప్యూటీ ఎంపీడీవో డోలా శంకర రావు, వైస్ ఎంపీపీలు కర్రి శ్రీదేవి, గెద్ద దమయంతి, సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే మా లక్ష్యం : పోలీస్ శాఖ





రేణిగుంట, (రాజధాని వార్తలు): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రేణిగుంట సబ్ డివిజన్ పోలీసు అధికారి (ఎస్ డి పి ఓ) వై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, రేణిగుంట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.జయచంద్ర, సబ్‌ఇన్‌స్పెక్టర్ కె.ధర్మారెడ్డి మరియు సిబ్బంది కలిసి రేణిగుంట ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలపై జరుగుతున్న చైన్ స్నాచింగ్, బ్యాగ్ దొంగతనాలు మరియు ఇతర నేరాల గురించి ప్రజలకు వివరించి, అప్రమత్తంగా ఉండాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. బస్ స్టేషన్ వంటి రద్దీ ప్రదేశాల్లో తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా సంరక్షించుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, అత్యవసర సమయాల్లో డయల్ 100/112 కు కాల్ చేయవచ్చని తెలిపారు. రేణిగుంట పోలీసులు మహిళల భద్రతకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని ఈ సందర్భంగా వెల్లడించారు.

# కార్పొరేషన్ నందు అభివృద్ధి పనులపై సమీక్ష



ఒంగోలు, (రాజధాని వార్తలు): మంగళవారం మధ్యాహ్నం ఒంగోలులోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావులతో కలసి మున్సిపల్, రెవెన్యు అధికారులతో సమావేశమై ఒంగోలు నగర కార్పోరేషన్ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించడం జరిగింది. ఒంగోలు నగర కార్పోరేషన్ పరిధిలో పేదల గృహ నిర్మాణాలకు నిర్దేశించిన లే అవుట్స్‌లో అర్హులైన లబ్దిదారులకు వీలైనంత తొందరగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ, పేదలకు ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలన్న లక్ష్యంతో ఒంగోలు నగర కార్పోరేషన్ పరిధిలో అగ్రహారం, యరజర్ల వద్ద లే అవుట్స్‌ను వేయడం జరిగిందని అన్నారు. ఈ రెండు లే అవుట్స్‌లో అర్హులైన లబ్దిదారులకు వీలైనంత తొందరగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఒంగోలు నగరంలో నిరుపయోగంగా, ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో పిపిపి పద్ధతిలో నగర కార్పోరేషన్‌కు ఆదాయం వచ్చేలా షాప్స్, మాల్స్ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ స్థానిక అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఒంగోలు తహసిల్దార్ మధుసూదన్‌రావు, రిజిస్ట్రేషన్ శాఖ, సర్వే అధికారులు పాల్గొన్నారు.

# కొట్టే సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పేడులో జనసేన పార్టీ ఉద్యమి నమోదు



శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు): ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ అధ్యక్షతన ఏర్పేడులో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు కిరణ్ రామిశెట్టి, జనసైనికులు పాల్గొని సభ్యత్వ నమోదు ప్రక్రియను ఉత్సాహంగా కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమి సభ్యత్వం పొందిన వారికి పార్టీ గుర్తింపు, కార్యక్రమాల్లో ప్రాధాన్యత, కమిటీల్లో బాధ్యతలు, నాయకత్వ శిక్షణతో పాటు నాయకులుగా ఎదిగే అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అదనంగా 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా సదుపాయం ద్వారా కుటుంబాలకు భరోసా కల్పించనున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 26 నుండి మార్చి 10 వరకు ఉద్యమి సభ్యత్వ నమోదు కొనసాగనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

## - సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య

శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు): అరచేత్తో సూర్యున్ని, అరెస్టులతో అంగన్వాడీ ఉద్యమాన్ని ఆపలేరని సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య స్పష్టం చేశారు.

తమ డిమాండ్ల సాధనలో భాగంగా అమరావతిలో శాంతియుత ధర్నా చేస్తున్న అంగన్వా డీలను పోలీసులు అక్రమంగా నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఐటియు, ఎఐటియూసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ప్రభుత్వం దిగొచ్చి అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించేంతవరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. పలువురు అంగన్వాడి నేతలు పాల్గొన్నారు.

# బంగారు కోనసీమగా అభివృద్ధి చేయుటమే ధ్యేయం

## - ఘనంగా లోక్‌సభ మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి వర్ధంతి - బాలయోగి అడుగుజాడల్లో నడుస్తా : హరీష్ బాలయోగి

## - ఘాట్‌లో నివాళులు అర్పించిన పలువురు నేతలు - ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** కోనసీమ ముద్దుబిడ్డగా, కోనసీమ ప్రాంత అభివృద్ధి ప్రదాతగా ప్రజలు భావించే మాజీ లోక్సభ స్పీకర్ దివంగత జిఎంసి బాలయోగి ఆశించిన బంగారు కోనసీమగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తానని అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని బాలయోగి ఘాట్‌లో బాలయోగి 24వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మొదట ఎంపీ హరీష్ బాలయోగి క్యాంప్ కార్యాల యంలో పూజ నిర్వహించి ర్యాలీగా ఘాట్‌కు చేరుకు న్నారు. ఘాట్‌లోని బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తన తండ్రి బాలయోగి మరణించి 24 సంవత్సరాలు అయినప్పటికీ కోనసీమ ప్రాంత ప్రజలు బాలయోగిని గుండెల్లో పెట్టుకున్నారని ఆయన కోనసీమ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవే ఆయనను మరువకుండా చేశాయని అన్నారు. బాలయోగి తనయుడిగా ఆయన నడిచిన బాటలోనే నడుస్తానని అన్నారు. బాలయోగి వర్ధంతి, జయంతి వంటి ఏ కార్యక్రమానికైనా పార్టీలకతీతంగా పిలవకుండానే నాయకులు, ప్రజలు రావడం బాలయోగిపై ఉన్న ప్రేమాభిమానాలకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అద్వానంగా ఉన్న రహదారులు నిర్మాణం, కోనసీమ రైల్వే లైన్ పనులు ముందుకు సాగుతున్నాయన్నారు. ఎంత ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి పనులు చేపడుతున్నామని హరీష్ బాలయోగి అన్నారు. పలువురు నేతలు మాట్లాడుతూ కోనసీమ ప్రాంతానికి బాలయోగి చేసిన సేవలు,అభివృద్ధి పను లను కొనియాడారు. బాలయోగి వర్ధంతిని పురస్కరించుకొని బాలయోగి ఘాట్ వద్ద ఎంపీ హరీష్ బాలయోగి ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. రాజమండ్రి కిమ్స్, బొల్లినేని హాస్పిటల్ సౌజన్యంతో వైద్య సేవలందించారు.సుమారు 600 వందల మందికి ప్రముఖ వైద్య నిపుణులచే గుండె, న్యూరో సమస్యలు, ఆర్థోపెడిక్, మోకాళ్ల నొప్పులు, శ్వాస సంబంధిత సమస్యలు, మహిళల ఆరోగ్య సమస్యలు, కంటి పరీక్షలు, పిల్లల ఆరోగ్య సమస్య లకు సంబంధించిన వైద్య సేవలు అందించారు. ఈకో, ఈసీజీ, బీపీ, షుగర్ వంటి పరీక్షలు శిబిరం వద్దే నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎవరికైనా తీవ్ర ఆరోగ్య సమస్య ఉంటే ఆసుపత్రిలో చేర్పించి ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని హరీష్ బాలయోగి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లం రాజు, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, రాజోలు టీడీపీ ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య, మాజీ ఎమ్మెల్యేలు చెల్లి వివేకానంద, చిల్లా జగదీశ్వరి, అయ్యాజీ వేమా, అల్లాడ సోంబాబు, మార్కెట్ కమిటీ చైర్మెన్‌లు చిట్టూరి శ్రీవాస్, కేతా లక్ష్మి, చిక్కాల గణేష్, దేశంశెట్టి లక్ష్మీనారాయణ, మట్టపర్తి భారతి, భాజపా జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, నల్లా పవన్, కల్వకోలను తాతాజీ, ఏడిద శ్రీను, మోకా సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# ఉద్యోగాల పేరిట దళితులను మోసం చేసిన రావి దేవికా చౌదరి దంపతులు



**గూడూరు, (రాజధాని వార్తలు):** ఉద్యోగాలు ఇప్పిస్తామని దళిత నిరుద్యోగుల నుండి లక్షల రూపాయలు వసూలు చేసిన మోసం చేసిన మండల కేంద్రమైన బాలాయపల్లికి చెందిన రావి దేవికా చౌదరి, రమేష్ దంపతులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని అంబేద్కర్ న్యాయహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు జాలాతీఅ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం గూడూరు పట్టణంలోని ప్రైవేటు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంబేద్కర్ న్యాయ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు జాలారి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతి జిల్లా బాలాయపల్లి గ్రామానికి చెందిన రావి దేవిక చౌదరి, రమేష్ దంపతులు దళిత వర్గానికి చెందిన కోవూరు గ్రామానికి చెందిన ముసలి ఆదిలక్ష్మి వద్ద 5 లక్షలు, రాపూరు మండలం గిలకపాడు గ్రామానికి చెందిన కుంచెం ఏడుకొండలు వద్ద 2 లక్షలు, రాపూరు గ్రామానికి చెందిన పచ్చిగళ్ళ పవన్ కళ్యాణ్ వద్ద 3 లక్షలు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తా మని నమ్మబలికి సుమారు 5సంవత్సరాల నుండి కాలయాపన చేస్తూ మోసం చేసిందని అన్నారు. ఇదేవిధంగా అనేక మంది వద్ద లక్షలు గుంజుకొని పబ్బం గడుపుకుంటుందని, దళితులు వద్ద తీసుకున్న నగదు వెంటనే తిరిగిచ్చియాలని,లేని పక్షంలో రావి దేవిక చౌదరి, రమేష్ దంపతుల ఇంటి వద్దనే ఆందోళనకు దిగుతా మని హెచ్చరించారు. ఇప్పటికే నెల్లూరు జిల్లా ఎస్పీకి సైతం పిర్యాదు చేసినట్లు జాలారి శ్రీనివాసులు తెలిపారు. బాధితురాలు ముసలి ఆదిలక్ష్మి మాట్లాడుతూ నా కొడుకుకి ఉద్యోగం ఇప్పిస్తామని దేవిక చౌదరి తన వద్ద 5 లక్షలు తీసుకొని, ఉద్యోగాలు ఇప్పించికపోగా, నా డబ్బులు అడుగుతుంటే బెదిరింపులకు దిగుతుందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో బాధితులు కుంచం ఏడుకొండలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల అరెస్టులపై ఖండన

## - తక్షణం విడుదల, చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ధర్నా



**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** అంగన్వాడీ మహిళలపై విజయవాడలో జరిగిన పోలీసు చర్యను ఖండిస్తూ .మంగళవారం వెంకటగిరి ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు వెంకటగిరి ప్రాజెక్టు కార్యదర్శి ఎన్.స్వరూపరాణిలు మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. తెల్లవారుజామున నిద్రలో ఉన్న అంగన్వాడీ మహిళలపై అకస్మాత్తుగా పోలీసులను దింపడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. మహిళల పట్ల కనీస గౌరవం పాటించకుండా టెంట్లు కూల్చివేయడం, అరెస్టులు చేయడం వంటి చర్యలు ఖండనీయమని పేర్కొన్నారు. అంగన్వాడి మహిళలకు కూటమి ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. అంగన్వాడీ సిబ్బంది నేరస్తులు కారని, వారు సమాజానికి సేవ చేస్తున్న కార్మికులని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంపుదల ఇతర హామీల అమలే వారి డిమాండ్ అని అన్నారు. అణచివేతతో ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు. అరెస్టయిన మహిళలను గుంటూరు జిల్లా సత్తెనపల్లి, ఏలూరు జిల్లా పోలవరం వంటి సుదూర ప్రాంతా లకు తరలించారని అన్నారు. ఒకచోట చేరకుండా అడ్డుకోవాలనే ఉద్దేశం కనిపిస్తోందని అన్నారు. అంగన్వాడీ మహిళలు పిల్లలకు పోషకాహారం అందిస్తూ సమాజానికి పునాది వేస్తున్నారని, అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని కోరారు. అరెస్టయిన అంగన్వాడీ మహిళలను తక్షణం విడుదల చేయాలని, పోలీసు చర్యపై నిష్పక్షపాత విచారణ జరపాలని అన్నారు. తమ పోరాటం శాంతియుతమని, అయితే సంకల్పం దృఢమని వారు స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతే బలమని, రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చే పిలుపుల్ని అందుకొని నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ ప్రాజెక్ట్ లీడర్స్, ప్రభావతి సుభాషిణి, అన్నపూర్ణ, ఉషా, రమణమ్మ, ఉదయకుమారి, విజయ, పోలమ్మ, నవమణి, సిఐటియు వెంకటగిరి కోశాధికారి నిర్మల, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్ల రిబ్బన్లతో స్విమ్స్ కార్మికుల నిరసన



**తిరుపతి, (రాజధాని వార్తలు):** స్విమ్స్ కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 5వ రోజుకు చేరుకున్నాయి. ఐదు రోజులుగా శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తున్నప్పటికీ స్విమ్స్ టీటీడీ యాజమాన్యాల మొండివైఖరి మారకపోవడంతో, కార్మికులు తమ నిరసనను మరింత తీవ్రతరం చేస్తూ నేడు నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు. ఐదవ రోజు దీక్షా కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎస్.జయచంద్ర ప్రసంగించారు. ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు గంటపాటు కార్మికులందరూ విధులు బహిష్కరించి రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారికి మద్దతుగా కూర్చుని రిలే నిరాహార దీక్షలో కార్మికులందరూ ఏకగ్రీవంగా పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. యాజమాన్యానికి కార్మికులపై కనికరం లేకుండా వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ, కనీసం శ్రీ వెంకటేశ్వర స్వామికైనా తమ మీద దయ కలిగి సమస్యలు పరిష్కారం కావాలనే ఆశతో కార్మికులు ఉదయం స్వామి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఏడుకొండల వాడా వెంకటరమణా గోవిందా మా సమస్యలను పరిష్కరించు అంటూ ప్రార్థిస్తూ, టీటీడీ–స్విమ్స్ యాజమాన్యాల మనసు మార్చి కార్మికుల బ్రతుకుల్లో మార్పు తేవాలని వేడుకున్నారు. గత నాలుగేళ్ల క్రితం కార్పొరేషన్‌లో విలీనం చేసినప్పటి నుండి శానిటేషన్ విధానాన్ని రద్దు చేసి వేతనాలు పెంచాలని అధికారులు చుట్టూ తిరుగుతూ, ఎన్నో సార్లు వినతిపత్రాలు ఇచ్చినా సమస్యలను పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా ప్రాధేయపడుతున్న కార్మికుల సమస్యలను విస్మరించడం అధికారుల వైఫల్యమని, ఆ తప్పులను సరిదిద్దుకోవాలని విమర్శించారు. కార్మికుల సహనాన్ని పరీక్షించకుండా తక్షణమే యాజమాన్యం చర్చలకు రావాలని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జరగబోయే పరిణామాలన్నిటికీ యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నేత బాలసుబ్రమణ్యం, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, యూనియన్ కార్యదర్శి రవి, అధ్యక్షులు సూరి, కోశాధికారి మారి ముత్తు, కమిటీ సభ్యులు గోపి, వెంకటేష్, జనార్ధన్, కోటయ్య, రాజా కుమారి తదితరులు పాల్గొన్నారు,

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందడి



**కావలి, (రాజధాని వార్తలు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కావలిలో 'ఉమెన్స్ ఫోర్స్' మరియు 'కలయక విజ్ఞాన కేంద్రం' ఆధ్వర్యంలో కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, సమాజంలో మహిళా సాధికారతపై లోతైన చర్చ జరగాలనే ఉద్దేశంతో ఈ సంస్థలు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, 7వ తేదీన "నేటి సమాజంలో మహిళా సాధికారత" అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నారు. మహిళా దినోత్సవం అంటే కేవలం మహిళలకే అనుకుంటారు, కానీ ఇక్కడ పురుషులు కూడా మహిళల సమస్యలపై, వారి అభివృద్ధిపై తమ గళాన్ని వినిపించేందుకు నిర్వాహకులు అవకాశం కల్పించామని చెప్పారు. వయస్సుతో నిమిత్తం లేకుండా వేర్వేరుగా పోటీలు నిర్వహించి, విజేతలకు 8న జిల్లా అధికారుల చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు గృహసీమ నుండి గగనతలం దాకా తమ ప్రతిభను చాటుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, పని ప్రదేశాల్లో సమాన వేతనం మరియు రక్షణ చట్టాల అమలుపై ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని వారు తెలిపారు. ముఖ్యంగా చిన్న పిల్లలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఈ పోరాటంలో కావలి పట్టణ ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# యుద్ధానికి వ్యతిరేకంగా కావలిలో నిరసన



**కావలి, (రాజధాని వార్తలు):** కావలి పట్టణంలో ఇరాన్–అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులను ఖండిస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, సీపీఐ ఆధ్వర్యంలో నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ చేపట్టి యుద్ధం తక్షణమే నిలిపి వేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్, సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని, ధరలు పెరిగి సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఆయిల్ నిక్షేపాల కోసం కుంటి సాకులతో ఇజ్రాయెల్, అమెరికా దాడులు చేసి ఇరాన్ అధినేత ఖామినీని హతమార్చాయని మండిపడ్డారు. ప్రపంచ శాంతి కోసం అన్ని దేశాలు చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని, హింసాత్మక చర్యలను నిలిపి వేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బిళ్ళ పురుషోత్తం, యం. వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయే రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటాం : మంత్రులు



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** ఇరిగేషన్ శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ములుగు జిల్లా పరిధిలోని వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల పురోగతిపై సమీక్షించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ..ములుగు జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రాధాన్యం ఆధారంగా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. భూసేకరణకు సంబంధించిన అంచనాలు, ప్రతిపాదనలను 15 రోజుల్లో సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణ పూర్తయ్యాక సీఎం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించి పనులు ప్రారంభిస్తామని మంత్రులు తెలిపారు. అన్ని ప్రక్రియలు పూర్తయ్యాక పరిహార చెల్లింపుకు సిద్ధంగా ఉన్నామని.. భూములు కోల్పోయే రైతులకు మంచి ప్యాకేజీ ఇచ్చి అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. స్వయంగా తామే రైతుల వద్దకు వెళ్లి భూసేకరణ ప్రక్రియ చేపడతామని మంత్రులు వెల్లడించారు. గత ప్రభుత్వం భూసేకరణ, పరిహారంపై మొండిగా వ్యవహరించిందని విమర్శించారు. తమ ప్రభుత్వం రైతుల పక్షాన ఉందని, వారికి అమోదయోగ్యమైన ప్యాకేజీ ఇచ్చి భూములు సేకరిస్తామని చెప్పారు. రామప్ప – లక్నవరం ఇంటర్ లింకింగ్ ప్రాజెక్టుకు అదనపు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేసి ములుగు రైతులకు సాగునీరు అందించాలని మంత్రులు ఆదేశించారు. దేవాదుల ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణపై 15 రోజుల్లో మరోసారి సమావేశం నిర్వహించి ప్రత్యేకంగా చర్చిస్తామని మంత్రులు పేర్కొన్నారు. సమ్మక్క సారాలమ్మ ప్రాజెక్టుపై చత్తీస్‌గఢ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందని, అక్కడ ముంపు బాధితులకు పరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. పెండింగ్ పనుల జాప్యంపై కాంట్రాక్టర్లపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులుంటే పరిష్కరిస్తామని మంత్రులు పేర్కొన్నారు.

RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్శిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్శిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు : సీఐటీయూ నేతల హెచ్చరిక




**కావలి, (రాజధాని వార్తలు):** విజయవాడలో అంగన్వాడీ కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసిన ఘటనపై కావలిలో సీఐటీయూ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పట్ట ణంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు పెం చలయ్య మాట్లాడుతూ, అంగన్వాడీ సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా ఆందోళన చేపట్టారని తెలిపారు. అయితే ప్రభుత్వ ఆదేశాలతో వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించడం సరైంది కాదని, ప్రజల సమస్యలు పరిష్కరించకుండా బలవంతపు చర్యలు తీసుకోవడం అనైతికమని అన్నారు. వెంటనే అరెస్టు చేసిన వారిని విడుదల చేసి, వారి డిమాండ్లపై చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను నెరవేర్చ డంలో కూటమి ప్రభుత్వం విఫలం అయింది అని పేర్కొన్నారు. కనీసం ఇరవై ఆరు వేల రూపాయల వేతనం, వేతన సెలవులు ఇవ్వాలనే న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు కార్మిక సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్ల భారీ నిరసన

**సూళ్లూరుపేట, (రాజధాని వార్తలు):** సూళ్లూరుపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు భారీ నిరసన తెలియజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, కనీస వేతనాలు పెంపు, ఉద్యోగ భద్రత, పెన్షన్లు, ఆరోగ్య భద్రత కల్పించాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోలేదని, సిఐటియు మండల కార్యదర్శి లక్ష్మయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ వర్కర్ల సమస్యలు వెంటనే తీర్చకపోతే ఉద్యమం మరింత ఉధృతం



చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు సిడిపిలు, సిఐటియు నాయకులు పద్మనాభం భారీ సంఖ్యలో పాల్గొని ఎర్రజెండాలతో నినాదాలు చేశారు.

# హైదరాబాద్ మియాపూర్‌లో డ్రగ్స్ కలకలం

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** మియాపూర్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా.. ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో డ్రగ్ పెడ్లర్ హనుమంతుతో పాటు డ్రగ్స్ వినియోగిస్తున్న మహేష్, ఆదర్శ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి సుమారు 12.6 గ్రాముల ఎమ్‌డీఎమ్‌ఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ఈ డ్రగ్ మార్కెట్ విలువ దాదాపు 1.5 లక్షల రూపాయలుగా అంచనా. దర్యాప్తులో ఈ ముఠా నైజీరియన్‌ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి.. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు తరలించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయిస్తున్నట్లు తేలింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# రాజోలు అసెంబ్లీ నియోజక వర్గం వైఎస్సార్సీపీ ఇంఛార్జిగా పాముల రాజేశ్వరి దేవి నియామకం

**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు అసెంబ్లీ నియోజక వర్గం వైఎస్సార్సీపీ ఇన్చార్జిగా పాముల రాజేశ్వరి దేవిని నియమించారు. ప్రస్తుతం వైఎస్ ఆర్సిపి రాజోలు నియోజకవర్గం ఇంచార్జ్‌గా ఉన్న గొల్లపల్లి సూర్యరావును పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ) మెంబర్‌గా నియమించారు. రాజోలు మండలం కడలి గ్రామ పరిధిలోని వేగివారిపాలెంకు చెందిన రాజేశ్వరి దేవి గతంలో పి.గన్నవరం నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత జనసేన పార్టీ నుండి పి గన్నవరం నియోజకవర్గ నుండి 2019 ఎన్నికల్లో జనసేన తరుపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. రాజేశ్వరి దేవిని రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమిస్తున్నట్లు పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది.



# బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు

**పెళ్లకూరు, (రాజధాని వార్తలు):** మండలంలోని ఆర్లపాడు గ్రామానికి చెందిన ఓ వివాహిత మహిళను అదే ప్రాంతానికి చెందిన వాటంబేటి చంద్రశేఖర్ అనే వ్యక్తి ఆటోలో ఎక్కించుకొని అపహరణ ప్రయత్నం చేయడంపై బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసుల కేసు నమోదు చేశారు.

పోలీసుల కథనం మేరకు గ్రామంలోని దళిత కాలనీకి చెందిన కొందరు మహిళలు సూళ్లూరుపేట సమీ పంలో ఉన్న ఓ పరిశ్రమలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో నాలుగు రోజుల కిందట నైట్ డ్యూటీ పూర్తి చేసుకుని అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఆటోలో తిరిగి ఇంటికి వెళ్తున్న మార్గ మధ్యలో పునబాక రైస్ మిల్ సమీపంలో తెలుగుగంగా కాలువ వద్ద అదే సమయంలో అక్కడ ఉన్న ఆర్లపాడు గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి తన ఆటోలో ఇద్దరు మహిళలను ఆర్లపాడుకు ఎక్కించుకున్నాడు. అయితే వారిలో ఒకరిని ఆర్లపాడు దళిత కాలనీలోని మొదటి వీధిలో దించి, మరో మహిళను రెండో వీధిలో దించకుండా ఆటోతో సహా కాలనీ దాటి వాగు వైపుగా తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. అంతలో ఆటోలో ఒంటరిగా ఉన్న మహిళ కాలనీ వద్ద ఆపకుండా ఎందుకు తీసుకెళ్తున్నావు అంటూ చంద్రశేఖర్‌ను గట్టిగా ప్రశ్నించింది. కానీ చంద్రశేఖర్ ఆటోను ఆపకుండా వేగంగా తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. ప్రమాదం జరగబోతుందని గ్రహించిన మహిళ అరుపులు కేకలు వేస్తూ వేగంగా వెళుతున్న ఆటోలో నుంచి దూకేసి కేకలు వేస్తూ పరుగు పరుగున కాలనీలో ఉన్న ఆమె ఇంటికి చేరుకుని జరిగిన విషయం భర్తకు వివరించింది. అర్ధరాత్రి సమయంలో మహిళ కేకలు విన్న స్థానికులు జరిగిన విషయంపై ఆరా తీశారు. చంద్రశేఖర్ గతంలో కూడా పలువురు మహిళలపై అసభ్యంగా ప్రవర్తించడం, దాడులకు పాల్పడినట్లు తెలుస్తుంది. బాధితురాలు ఆమె భర్త కుటుంబ సభ్యులతో కలిసి జరిగిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ఐ ఆదిలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపింది.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan